

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 86 | కర్నూలు | శనివారం 19 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## మస్క్‌తో ప్రధాని మోడీ ఫోన్ భేటీ




న్యూఢిల్లీ (శ్రీచక్ర) : ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. టెక్నాలజీ, సృజన రంగాల్లో భారత్, అమెరికా మధ్య సహకారం పటిష్ఠతలో పరస్పర ఆసక్తిని ఉభయులూ పునరుద్ఘాటించారు. భారతీయ విద్యుత్ వాహన విపణిలో ప్రవేశానికి టెస్లా అవకాశాలను అన్వేషిస్తున్నట్లు భావిస్తున్న సమయంలో ఉభయుల మధ్య టెలిఫోన్ సంభాషణ చోటు చేసుకున్నది. ఈ సంవత్సరం మొదట్లో వాషింగ్టన్ డిసిలో తమ గత సమావేశం నేపథ్యంలో ఉభయులూ విస్తృత శ్రేణి అంశాలపై చర్చించారు. తాము వివిధ అంశాలపై చర్చించినట్లు మస్క్‌తో సంభాషణ అనంతరం ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'ఎలాన్ మస్క్‌తో మాట్లాడాను. ఈ ఏడాది మొదట్లో వాషింగ్టన్ డిసిలో మా భేటీలో ప్రస్తావించిన విషయాలు సహా వివిధ అంశాల గురించి చర్చించాను. టెక్నాలజీ, సృజన రంగాల్లో సహకారానికి గల అపార అవకాశాలను మేము చర్చించాం' అని ఆయన తెలిపారు. 'ఆ రంగాల్లో యుఎస్‌తో మా భాగస్వామ్యాలను ముందుకు తీసుకుపోవడానికి భారత్ నిబద్ధమై ఉంది' అని మోడీ తెలియజేశారు. ప్రధాని మోడీ గత ఫిబ్రవరిలో తన రెండు రోజుల యుఎస్ పర్యటనలో ఎలాన్ మస్క్‌తో భేటీ అయ్యారు. ఆయన తన ముగ్గురు పిల్లలు ఎక్స్, స్ట్రైడర్, అజూరెలతో కలసి మోడీని కలుసుకున్నారు. ఆ సమావేశంలో ప్రధాని మోడీకి మస్క్ ఒక స్టార్‌షిప్ షట్కోణ ఉష్ణకవచ రేకును కానుకగా ఇచ్చారు. రానున్న మాసాల్లో ముంబయి సమీపంలో ఒక రేవుకు కొన్ని వేల కార్లను నౌకారవాణా చేయడం ద్వారా భారతీయ విపణిలోకి ప్రవేశించేందుకు టెస్లా సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. బ్లూమ్‌బెర్ నివేదిక ప్రకారం, ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరులలో తమ అమ్మకాలు ప్రారంభించాలని టెస్లా యోచిస్తోంది.

## బెట్టింగ్ యాప్‌లపై ఉక్కుపాదం మోపుతాం: మంత్రి నారా లోకేష్



బెట్టింగ్ యాప్‌లపై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా రియాక్టయ్యారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని, బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్ధికంగా దెబ్బతింటున్నారని, ఇటువంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు."బెట్టింగ్ యాప్‌లు జీవితాలను నాశనం చేస్తున్నాయి. జూదానికి బానిసైన యువత నిరాశలోకి నెట్టబడుతున్నారని నేను వందలాది హృదయ విదారక ఘటనలు వింటున్నాను. ఇది ఆపాలి. దీర్ఘకాలిక పరిష్కారం ఏమిటంటే నిరంతర అవగాహన, ఇంకా.. బెట్టింగ్ యాప్‌లపై కఠినంగా వ్యవహరించడం. మొత్తం దేశానికే ఒక ఉదాహరణగా నిలిచే సమగ్ర బెట్టింగ్ వ్యతిరేక విధానంపై కృషి చేస్తున్నాం. ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తాము." అని సదరు పోస్టులో లోకేష్ చెప్పారు.

## కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం.. రఘురామ ఫైర్



గుంటూరు జిల్లా: కూటమి ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తున్నామని ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు అన్నారు. రతన టాటా విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘురామ పాల్గొని మాట్లాడారు. రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదు గొప్ప మానవతావాదని అభివర్ణించారు. విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానమని ప్రశంసించారు. రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని అందరి కోరిక అని రఘురామకృష్ణరాజు చెప్పారు. ఈ విషయంపై తాను నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాశానని రఘురామకృష్ణరాజు చెప్పారు. అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమేనని కొనియాడారు. టీడీపీ నేత కోడెల శివప్రసాదరావుతో తనకు సన్నిహిత సంబంధం ఉందని చెప్పారు. టీడీపీ హయాంలో మాజీ స్పీకర్ కోడెలపై వైసీపీ నాయకుల చిల్లర మాటలను తాను వ్యతిరేకించానని గుర్తుచేశారు. ఇలా తాను వ్యతిరేకించటంతో జగన్ తనను దూరం పెట్టారని అన్నారు. కూటమి ప్రభుత్వంపై కొన్ని పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## డిప్యూటీ సిఎం పవన్ పెద్ద మనసు

### గిరిజనుల ముఖాల్లో చిరునవ్వులు

### కాళ్లకు చెప్పులతో కనిపించిన గిరిజనులు



అమరావతి,ఏప్రిల్18 (శ్రీచక్ర) : డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం పెదపాడు గ్రామస్థులందరికీ చెప్పులు పంపిణీ చేశారు. ఇటీవల అడవితల్లి బాట అనే కార్యక్రమంలో భాగంగా పవన్ ఆదివాసీ గ్రామం పెదపాడులో పర్యటించిన సమయంలో పాంగి మిథు అనే వృద్ధురాలు పవన్‌కళ్యాణ్ కోసం నడిచి వచ్చి స్వాగతం పలికారు. ఆ వృద్ధురాలితో పాటు గ్రామంలోని అనేక మంది మహిళలు చెప్పులు లేకుండా ఉన్నట్లు ఆయన గుర్తించారు. వారిని కనీసం చెప్పులు లేకండా చూసి చలించి పోయారు. గ్రామంలో ఎంత మంది జనాభా నివసిస్తున్నారని స్థానిక అధికారులను అడిగారు. ఆ గ్రామంలో దాదాపు 345 మంది నివసిస్తున్నారని తెలుసుకున్నారు. వెంటనే వారందకీ ఏ సైజు చెప్పులు సరిపోతాయో తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాజాగా గురువారం గ్రామంలోని అందరికీ డిప్యూటీ- సీఎం కార్యాలయ సిబ్బంది చెప్పులు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ నుంచి బహుమతి అందుకున్న తర్వాత గ్రామస్థులు భావోద్వేగానికి గురయ్యారు. డిప్యూటీ సీఎంకు గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మా పవన్ సర్ వచ్చి మా పోరాటాలను గుర్తించారు. మరే ఇతర నాయకుడు మా సమస్యలను పట్టించుకోలేదు. మా గ్రామాన్ని సైతం ఎవ్వరూ సందర్శించలేదు. మా గ్రామాన్ని సందర్శించి తమ ఇబ్బందు లను పరిష్కరించినందుకు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలని ఓ గ్రామస్థుడు భావోద్వేగానికి గురయ్యాడు. తమ కోసం ఏకంగా ఉప ముఖ్యమంత్రే చెప్పులు పంపడంతో వాటిని ధరించి సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రపంచస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన రెన్యూవబుల్ ఎనర్జీ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు గ్రీన్ కో ప్రాజెక్ట్

### కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ & పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ,డ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి









కర్నూలు, ఏప్రిల్ 18 (శ్రీచక్ర): ప్రపంచస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ అని కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ ఉపబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ,డ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. శుక్రవారం ఓర్వకల్లు మండలం గని సమీపంలో ఉన్న సోలార్ పార్క్, గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్, విండ్ పవర్ ప్రాజెక్ట్ లను హెలికాప్టర్ ద్వారా మంత్రి పరిశీలించిన అనంతరం అప్పర్ ఇన్ టేక్ పాయింట్ రిజర్వాయర్ నుండి నీటిని పైపు ల ద్వారా టర్బైన్ ల వరకు సరఫరా చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ యొక్క వేగవంతమైన పురోగతిని ప్రశంసించారు. ప్రపంచంలోనే మొట్టమొదటి మరియు అతిపెద్ద రకమైన ప్రాజెక్ట్ గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ మన దేశంలో ఉండడం గర్వకారణం అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి దార్శనిక నాయకత్వంలో భారతదేశం యొక్క గ్రీన్ ఎనర్జీ సామర్థ్యానికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అన్నారు.. ఈ మార్గదర్శక ప్రయత్నాన్ని సాధ్యం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను అన్నారు. గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని పెంచుతుందని, అనుబంధ పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని అదే విధంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు.. స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి, నిల్వ మరియు డిమాండ్‌పై సరఫరా కోసం రూపొందించబడిన ఈ ప్రాజెక్ట్ భారతదేశ ఇంధన భద్రతను పెంచడంలో మరియు పర్యావరణ అనుకూల వనరులకు పరివర్తనను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్, కర్నూలు బిజెపి జిల్లా ఇన్చార్జి అంకాల రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా శ్రీ భీమరాయ స్వామి ప్రభోత్సవం,


పెద్దకడుబూరు, ఏప్రిల్, 18 (శ్రీ చక్ర): పెద్దకడుబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో వెలిసిన శ్రీ భీమరాజు స్వామికి గణపతి పూజ, పంచామృత అభిషేకం, ఆకుపూజ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదములు శ్రీ భీమరాయ స్వామి వారికి జరిగినవి. సాయంత్రం ఐదు గంటల నుండి పారెడ్డి తిమ్మారెడ్డి ఇంటి నుండి కుంభోత్సవం జరిగినది. సాయంత్రం 6: 30 నుండి బ్రహ్మో త్సవం,పల్లకి సేవ, గ్రామోత్సవం జరిగినదిని ఆలయ అర్చకులు టీ.నాగరాజు స్వామి, ఆలయ ధర్మకర్త జి.విరుపాక్షి రెడ్డి "శ్రీ చక్ర ప్రతినిధితో "తెలిపారు.స్వామివారికి ఉత్సవాలలో భాగంగా పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా భక్త జన సందోహం మధ్య శ్రీ భీమరాయ స్వామి ప్రభోత్సవాన్ని గుడి దగ్గర నుండి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న బసప్ప గుడి దగ్గరకు అక్కడ బసప్పకు పూజ చేసి అక్కడ నుండి మళ్లీ తిరిగి ప్రభోత్సవాన్ని శ్రీ భీమరాయ స్వామి గుడి దగ్గరకు భారీ జన సందోహం మధ్య ఊరేగించారు. రాత్రి 8 గంటలకు శ్రీ భీమారాయ స్వామి వారికి మహా మంగళహారతులు సమర్పించారు.రథోత్సవం సందర్భంగా గ్రామంలోని రాత్రి 9 గంటల నుండి బ్రహ్మంగారి నాటక ప్రదర్శన జరుగునని గ్రామ పెద్దలు తెలిపారు. జాలవడి శ్రీ భీమరాయ స్వామి ప్రభోత్సవాన్ని తిలకించడానికి అశేష భక్త జన సందోహం తరలి రావడంతో, చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంత ప్రజలు భారీగా తరలి రావడంతో పెద్ద కడుబూరు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు భద్రత ఏర్పాట్లను చేశారు. ఉత్సవాలలో భాగంగా వచ్చిన భక్తులను తిలకించడానికి గ్రామంలోని రంగరాటాలు, చిన్న చిన్న ఆట బొమ్మ వస్తువులు గ్రామీణ ప్రాంత ప్రజలు గ్రామంలోని భక్తులను ఆకట్టుకున్నాయి.

## సంపాదకీయం

# ఒక్కొక్కరుగా భారత్ కు బడా చీటర్స్

బ్యాంకులను మోసం చేసి దేశం నుంచి పరారైన కేసులో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ బెల్జియంలో అరెస్టయ్యారు. సీబీఐ వినతి మేరకు అతడిని అరెస్ట్ చేశారు బెల్జియం పోలీసులు. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను ముంచిన స్కామ్ 2018లో వెలుగులోకి రాగానే.. మెహుల్ చోక్సీ, నీరవ్‌మోదీలు దేశం విడిచి పారిపోయారు. ఆంటిగ్వా-బార్బుడాకు చోక్సీ పారిపోగా.. నీరవ్ మోదీ బ్రిటన్ జైలులో ఉన్నాడు.కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విజ్ఞప్తి మేరకు వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని బెల్జియంలో అరెస్టు చేశారు. ఆలిండియా రేడియో ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేసింది.వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ, ఆయన బంధువు నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకుని ఎగ్గొట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.ఈ జాబితాలో మరికొందరు వ్యాపారవేత్తల పేర్లు కూడా ఉన్నాయి. వారు వివిధ కేసుల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారిని తిరిగి భారత్ రప్పించడం కోసం దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి..2018 ప్రారంభంలో, పంజాబ్ నేషనల్ బ్యాంకులో వేల కోట్ల రూపాయల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత మెహుల్ చోక్సీ, నీరవ్ మోదీ సహా అనేక మందిపై బ్యాంకు ఫిర్యాదు చేసింది. నిందితుల బ్యాంకు అధికారులతో కుమ్మక్కై, కుట్రపన్ని బ్యాంకుకు నష్టం కలిగించారని బ్యాంకు ఆరోపించింది.బ్యాంకు అంతర్గత విచారణ పూర్తయిన తర్వాత, 2018 ఫిబ్రవరిలో ఈ మోసం గురించి పంజాబ్ నేషనల్ బ్యాంక్ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమాచారం అందించింది.మెహుల్ చోక్సీ ఒకప్పుడు భారత వజ్రాల వ్యాపారానికి పోస్టర్ బాయ్.పంజాబ్ నేషనల్ బ్యాంకులో జరిగిన వేల కోట్ల రూపాయల స్కామ్‌లో నీరవ్ మోదీ కూడా నిందితుడిగా ఉన్నారు. 2018 జనవరిలో నీరవ్ భారత్ నుంచి పరారయ్యారు.లండన్‌లోని హోబర్న్‌లో ఉన్న మెట్రో బ్యాంక్ బ్రాంచ్‌లో అకౌంట్ ఓపెన్ చేసేందుకు వెళ్లినప్పుడు, 2019 మార్చి 19న నీరవ్ మోదీ అరెస్టయ్యారు. నీరవ్ మోదీ అప్పగింత కేసు లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్ కోర్టులో 2020 మే నుంచి నడుస్తోంది.నీరవ్ మోదీ కుటుంబం తరాలుగా వజ్రాల వ్యాపారంలో ఉంది. భారత్‌లో రిటైల్ జ్యువెల్లరీ కంపెనీ అయిన గీతాంజలి గ్రూప్ అధిపతి మెహుల్ చోక్సీతో నీరవ్ మోదీ దాదాపు 10 ఏళ్లు కలిసి పనిచేశారు.ఆ తర్వాత, భారత్‌లో ఫైర్‌స్టార్ డైమండ్ అనే కంపెనీని స్థాపించారు.కింగ్‌ఫిషర్ కంపెనీ యజమాని విజయ్ మాల్యా భారతీయ బ్యాంకులకు 9 వేల కోట్ల రూపాయలకు పైగా అప్పు ఉన్నట్లు భారత ప్రభుత్వం చెబుతోంది.కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ కంపెనీ కోసం బ్యాంకుల నుంచి వేల కోట్ల రూపాయలు రుణాలుగా తీసుకుని, వాటిని తిరిగి చెల్లించకుండా విదేశాలకు వెళ్లిపోయినట్లు మాల్యాపై ఆరోపణలు ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ మూతపడింది.విజయ్ మాల్యా 2016 మార్చిలో బ్రిటన్‌కు వెళ్లారు. అప్పటి నుంచి ఆయన లండన్‌లోనే నివసిస్తున్నారు. మాల్యాను భారత్‌కు తిరిగి తీసుకొచ్చేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలు బ్రిటన్ కోర్టులో న్యాయపోరాటం చేస్తున్నాయి.నిజానికి, భారత్ - బ్రిటన్ 1992లో అప్పగింత ఒప్పందంపై సంతకాలు చేశాయి. కానీ, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరిని మాత్రమే అలా రప్పించారు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మాజీ చీఫ్ లలిత్ మోదీ 2010 నుంచి బ్రిటన్‌లో నివాసముంటున్నారు.ఐపీఎల్ చీఫ్‌గా ఉన్న సమయంలో, ఐపీఎల్ వేలంలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని లలిత్ మోదీపై ఆరోపణలు ఉన్నాయి.అయితే, ఈ ఆరోపణలను ఆయన ఖండిస్తూ వస్తున్నారు. మరోవైపు, ఆయన్ను తిరిగి రప్పించడానికి భారత్ ఎన్నో విఫల యత్నాలు చేసింది.2008లో, ఐపీఎల్ ఏర్పాటులో లలిత్ మోదీ కీలకపాత్ర పోషించారు. అది ఇప్పుడు వేల కోట్ల రూపాయల ఇండస్ట్రీగా మారింది.2010లో, రెండు జట్ల ఫ్రాంచైజీల వేలంలో అవకతవకలకు పాల్పడ్డారనేది లలిత్ మోదీపై ఉన్న ప్రధాన ఆరోపణ. అనుమతులు లేకుండా ప్రసార, ఇంటర్నెట్ హక్కులను విక్రయించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.లలిత్ మోదీ క్రికెట్ వ్యవహారాల్లో పాల్గొనకుండా 2013లో, భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ) శాశ్వత నిషేధం విధించింది.బ్యాంకులను రూ.5,700 కోట్లకు మోసం చేయడం, మనీలాండరింగ్ వంటి కేసుల్లో ప్రధాని నిందితుడిగా ఉన్నారు గుజరాత్‌కు చెందిన బడా వ్యాపారవేత్త నితిన్ సందేసరా. స్టెర్లింగ్ బయోటెక్ కంపెనీ యజమాని అయిన నితిన్ జె.సందేసరాను పరారీలో ఉన్న ఆర్థిక నేరస్తుడిగా ప్రకటించారు. ఈయనతో పాటు హితేశ్ నరేంద్రభాయ్ పటేల్, దీప్తి సందేసరా, చేతన్ సందేసరా కూడా ఈ కేసులో నిందితులుగా ఉన్నారు.2017లో, కేంద్ర దర్యాప్తు సంస్థలు దర్యాప్తు ప్రారంభించడానికి కొద్దిరోజుల ముందు ఈ కుటుంబం భారత్ నుంచి పారిపోయింది. దుబయ్ మీదుగా నైజీరియాకు వెళ్లిపోయింది. సందేసరా కుటుంబం నైజీరియా, అల్బేనియా దేశాల పౌరసత్వం పొందింది.

# బాధినేహాల్ తమ్మి రెడ్డి వారి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు

### మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### బాధినేహాల్ నాయకులు లక్ష్మిరెడ్డి

కౌతాళం (శ్రీచక్ర) ,రావు సాహెబ్ బదినేహాళ్ తమ్మిరెడ్డి వారి సత్రం కమిటీ సౌజన్యంతో మండల గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఆసక్తి గలవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వైసిపి సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి మరియు బదినేహాళ్ పద్మావతమ్మ విశ్వనాథ్ రెడ్డి పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఆదోనిలో రావు సాహెబ్ బాధినేహాల్ తమ్మిరెడ్డి వారి సత్రం భవనం పెద్ద పోస్ట్ ఆఫీస్ ముందు ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్ మరియు గుండె,కిడ్నీ వైద్య పరీక్షలు ఏప్రిల్ 30వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ఆధార్ కార్డు. ఆరోగ్యశ్రీ కార్డు, తెల్ల రేషన్ కార్డు,రెండు పాస్పోర్ట్ ఫోటోలు,మరియు వారి దగ్గర ఉన్న సెల్ ఫోన్ నెంబర్ కాంటాక్ట్ నెంబర్ ఏప్రిల్ 28,,29 లోపల నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత కిడ్నీ వైద్య పరీక్షలు బీపీ,షుగర్, సిబిపి, సి యు సి,ఉచితంగా గుండె పరీక్షలు ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, లిపిడ్ ప్రొఫైల్, ఈసీజీ, టుడి ఎకో,టిఎంటి, గల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే వైద్య నిపుణులచే ఉచితంగా కంటి పరీక్షలు చేయబడును కంటి ఆపరేషన్లు అవసరమైనచో వారికి అత్యాధునికమైన లెన్స్ కూడా ఉచితంగా అమర్చబడును శిబిరంలో కంటి ఆపరేషన్ అవసరమైన వారికి అదే రోజు నంద్యాలలో తీసుకెళ్లి శాంతిరం హాస్పిటల్ నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయబడును ఆ ప్రశ్న కొరకు వెళ్లిన వారికి నంద్యాలలో భోజనము వసతి ఇతర సౌకర్యములు ఉచితంగా కల్పించబడును. అని పేర్కొన్నారు..

# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ, రాస్తారోకో

### భారీ ఎత్తున తరలివచ్చిన ముస్లిం మైనారిటీలు, దళిత, ప్రజాసంఘాలు

కౌతాళం(శ్రీచక్ర) ,కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చినవక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మండల కేంద్రమైన కౌతాళంలో భారీ ఎత్తున శాంతియుత నిరసన ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు . శుక్రవారం ప్రత్యేక ప్రార్థన ప్రార్థనల అనంతరం కౌతాళం మండలం అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో కౌతాళం తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని ముస్లిం సోదరులు, వామపక్ష పార్టీలైన సిపిఎం , సిపిఐ , రైతు కూలి సంఘం , ప్రజా సంఘాలైన జై భీమ్ , దళిత సమైఖ్య , ఎంఆర్పిఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే పట్టణ పురవీధుల గుండా శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైయస్సార్ సర్కిల్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం ఖాదర్ లింగస్వామి దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నా పాషా సాహెబ్ , పీఠాధిపతి ఖాదర్ భాషా సాహెబ్ , అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుభాన్ , కౌతాళం సర్పంచ్ పాల్ దినకర్ , సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మల్లయ్య , సిపిఐ పార్టీ నాయకులు ఈరన్న , దళిత సమైఖ్య నాయకులు విజయకుమార్ కుమార్ , కౌతాళం మండలం జై భీమ్ అధ్యక్షులు అవతారం , ఎస్ ఎఫ్ ఐ మాజీ జిల్లా కార్యదర్శి వీరేష్ , జై భీమ్ నాయకులు జైపాల్ , అవాజ్ కమిటీ నాయకులు ఖాజా హుస్సేన్, గౌస్ మహమ్మద్ , మహమ్మద్ ఇషాఖ్, అబ్దుల్ సుఖుర్, అబ్దుల్ సమద్ తదితరు పాల్గొన్నారు. వక్ఫ్ సవరణ చట్టం వలన దేశ సమగ్రతకు ఐక్యతకు భంగం వాటికతోందని లౌకికవాదం పూర్తిగా నశిస్తుందని అందువల్ల ప్రతి ఒక్కరూ దీనిని వ్యతిరేకించాలని అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుభాన్ పిలుపునిచ్చారు.వక్ఫ్ బోర్డు కమిటీల్లో ముస్లిం యేతరులను నియమించడానికి చట్టం సవరణ చేయడం ఏమిటని హిందూ దేవాలయాల కమిటీల్లోను రాష్ట్ర కమిటీ లోను ముస్లింలకు, క్రైస్తవులకు , దళితులకు ప్రవేశం కల్పిస్తారని ప్రశ్నించారు. ముఖ్యంగా కేరళ , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో మాత్రమే దేవాలయాలకు సంబంధించి 13 లక్షల ఎకరాలు భూమి ఉందని వాటి గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు కేవలం వక్ఫ్ బోర్డు పరిధిలో దేశవ్యాప్తంగా 9 లక్షల 50 వేల ఎకరాల భూమి ఉందని దానిని ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని కార్పొరేట్ కంపెనీలకు పంచిపెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇలాంటి వాటిని ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని దేశంలోని లౌకిక వాదులైన హిందువులందరూ కలిసి రావాలని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొనాలని కోరారు. కౌతాళం దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నా పాషా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల వరకు దేశంలో ముస్లింలు హిందువులు అన్నదమ్ముల్లా కలిసి కలిసి ఉండే వారిని అయితే నేడు కేంద్ర ప్రభుత్వం అగాధం పెంచిందని ఆరోపించారు.వక్ఫ్ సవరణ చట్టం చేయడం చాలా దారుణం అని దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం దేశంలోనే లౌకికవాదులైన హిందువులందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సభలో వాపక్ష పార్టీల నాయకులు దళిత సంఘాల ప్రజా సంఘాల నాయకులు ప్రసంగించారు.కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనజరగకుండా కౌతాళం , కోసిగి సీఐలు అశోక్ కుమార్ , మంజునాథ్ ల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

### -నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )గౌతు లచ్చన్న భారతదేశంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి . లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గొపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న,



మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు. చిన్న రాష్ట్రాలు కావాలన్నాడు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపాడు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడాడు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో పనిచేశాడు. సర్దార్ గౌతు లచ్చన్న ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్ధానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8 వ సంతానంగా పుట్టాడు. లచ్చన్న తాత, తండ్రులు గౌడ కులవృత్తే వారికి కూడుబెట్టేది. ఈతచెట్లను కోత వేసి కల్లు నుత్పత్తి చేయడం, అమ్మడం చుట్టు ప్రక్క గ్రామాల్లో గల కల్లు దుకాణాలకు కల్లు సరఫరా చేయడం వారి వృత్తి. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చాడు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపాడు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశాడు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. వివిధ పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు. మన దేశంలో సర్దార్లంటే ఇద్దరే. ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయి, మరొకరిది రాష్ట్ర స్థాయి. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమిందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా మంచి మనిషీ ప్రజాహృదయాలలో ఆయన స్థానం చెక్కు చెదరనిది. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశాడు.

# అర్ధరాత్రి వేళలో నంద్యాల టౌన్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా ఎస్పీ

### నంద్యాల పట్టణంలో నైట్ బీట్ లను,పోలీసు వారి పనితీరును పరిశీలన

నంద్యాల(శ్రీచక్ర) ,నేర నివారణ శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా రాత్రి గస్తీ విధులలో భాగంగా పోలీసులు నిర్వహిస్తున్న పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా నైట్ బీట్ సిబ్బందికి మరియు చెకింగ్ అధికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. రాత్రి గస్తీలలో సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై కదలికలపై నిఘా ఉంచాలి. పోలీసు అధికారులు స్టేషన్ పరిధిలోని నేరచరిత్ర గలవారిపై, అనుమానితుల వివరాలు వారి అడ్రస్ ఫోన్ నంబర్స్ తో సహ బీట్ బుక్ లలో పొందుపరచాలని సూచించారు. నైట్ బీట్ సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టార్చిలైట్ మరియు లాఠీని కల్గిఉండాలని తెలియజేశారు. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు కృషి చెయ్యాలని,రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై ప్రత్యక దృషి ఉంచి వారి వేలిముద్రలు తనిఖీ చెయ్యలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకోవని,రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలి. పట్టణ మరియు గ్రామ శివారు ప్రాంతాలలో గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ,అసాంఘిక కార్యకలపాలను అడ్డుకట్టవేసేందుకు చర్యలు చేపట్టారు. విశ్రాంతి లేకుండా డ్రైవర్లు వాహానాలు నడుపుతుండడంతో నిద్రమత్తులో అధిక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు.కావున తెల్లవారుజామున ( 3 నుండి 5 గంటల మధ్య) జిల్లా సరిహద్దుల నుండి జిల్లాలోకి ప్రవేశించే హెవీ వెహికల్ డ్రైవర్లకు "స్టాప్ అండ్ వాష్" (వాహనాలు ఆపి డ్రైవర్లు నీటితో ముఖం కడుక్కునే) కార్యక్రమాన్ని కొనసాగించాలి.

# వాటర్ స్కీం కి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి

### కావిడి. ఖాళీ బిందెలతో ఆదివాసి గిరిజనులు వినూత్నంగా ధర్నా

అనకాపల్లి, అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ అజయ్ పురం గ్రామంలో 170 మంది జనాభా నివసిస్తున్నారు.2019-20 సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి 8 లక్షల 40 వేల రూపాయలు వాటర్ స్కీం ఏర్పాటు చేశారు. గత 15 రోజుల నుండి వాటర్ స్కీం కి విద్యుత్ సరఫరా లేకపోవడంతో. గ్రామంలో నీరు రావడం లేదు. దీనితో15 వ తేదీ ఆదివాసి గిరిజన మహిళలు వాటర్ ట్యాంక్ విక్కీ మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని. జల్జీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలని ఆందోళన చేయడంతో. 16వ తేదీన పంచాయతీ కార్యదర్శి. ఆర్ డబ్ల్యూ ఎస్ జేఈ స్వయానా అజయ్ పురం గ్రామాన్ని వెళ్లి పరిస్థితి చేశారు. పంచాయతీ కార్యదర్శి గారు ఎలక్ట్రికల్ అధికారులకు వాటర్ స్కీం కి విద్యుత్ కనెక్షన్ ఇప్పించండి అని దరఖాస్తు పెట్టారు. నేటికీ విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో. అజయ్ పురం గ్రామం నుండి ఎర్ర కొండ దగ్గర్లో ఉన్నటువంటి కావిల్లు కట్టుకొని 3 కిలోమీటర్ల నడుచుకుంటూ సెలవులో నీళ్ల తెచ్చుకుంటున్నారు. సెలవులో నీళ్లు తాగడం వల్ల జలుబు. జ్వరాలు వస్తున్నాయి. తక్షణమే విద్యుత్ అధికారులు వాటర్ స్కీం కి విద్యుత్ సరఫరా చేయాలని. కావిల్లు ఖాళీ బిందెలతో ఆందోళన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాంగి చంద్రయ్య. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించండి....

### యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ పిలుపు..

బద్వేలు,(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల్ని ప్రభుత్వ బడులలో చేర్పించడం కోసం జరుగుతున్న ప్రచారంలో భాగంగా బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మి రాజా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ట్రెజరర్ నరసింహారావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి అలాగే మంచి మధ్యాహ్న భోజన పథకం అమలు చేయటం ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థిని మార్కుల యంత్రాలుగా కాకుండా ఆల్ రౌండ్ డెవలప్మెంట్ సాధించటం కోసం ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు బ్యాగు బెల్టు టై ఏకరూప దుస్తులు గుడ్లు రుచికరమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ఎలాంటి రుసుము చెల్లింపు లేకుండా ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి పిల్లవానికి అమ్మకు వందనం రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటిలో చదువుతున్న పిల్లలందరికీ అందించటం మరో మంచి అవకాశం కల్పించింది అన్నారు.అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా బడి ఈడు పిల్లలను అందరినీ వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ గా విజ్ఞప్తి చేయుచున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పలువుల పలువురు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను తారకరామ నగర్ ఎంపీపీ స్కూల్ నందు 13 మందిని చేర్పించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి వారి తల్లిదండ్రులు ఎంతో ఉచ్చుకత కనబరిచారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామమూర్తి పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# కౌతాళంలో కమెల వేలం పాట రద్దు చేయండి

కౌతాళం,(శ్రీచక్ర) కౌతాళం పంచాయతీలో ఇటీవల నిర్వహించిన కమేలా వేలం పాటను రద్దు చేయాలని ఖురైసి కమ్యూనిటీ సిబ్బంది కోరారు. గురువారం డి ఎల్ పి ఓ నూర్జహాన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కటిక వృత్తి కార్మికులు వాసిమ్, ఖాసీం వలీ, మహబూబ్, ఇబ్రహీం, గౌస్ మొద్దీన్, జాంగీర్ షబ్బీర్ ఖాదర్ బాష మాట్లాడుతూ పెద్దకడబూరు, మంత్రాలయం, కోసిగి మండలాల్లో లేని నిబంధన కౌతాళం లో ఉండడంపై తమ బాధలను వ్యక్తం చేశారు. చికెన్ అంగడిల పై రుసుం నిబంధన అమలు చేయడంతో నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయతీ తరఫున కమేలాకు స్థలం కేటాయించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. సంబంధిత అధికారులు తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

# ఈవో బంగ్లాలోకినాగుపాము పట్టుకోబోతే కాటు

తిరుమల,(శ్రీచక్ర) టీటీడీ గోశాల వివాదం వేళ ఈవో బంగ్లాలోకి నాగుపాము పట్టుకోబోతే కాటుటీటీడీ గోశాల వివాదం నేపథ్యంలో ఒక్కసారిగా సంచలనం రేపే ఘటన చోటుచేసుకుంది. టీటీడీ ఈవో శ్యామలారావు నివసిస్తున్న బంగ్లాలోకి ఓ నాగుపాము ప్రవేశించింది. పామును పట్టుకొని గోనె సంచిలో వేసే క్రమంలో టీటీడీ రిటైర్డ్ ఉద్యోగి ఒకరిని కాటేసింది. ఈ ఘటన ఇప్పుడు భక్తుల్లో కలకలం రేపుతోంది. ప్రస్తుతం జరుగుతున్న గోశాళ వివాదం నేపథ్యంలో నాగుపాము బంగ్లాలోకి రావడం, కాటేయడంపై భక్తులు రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు.

# నాడు గడ్డి మేసిన వైసిపి పెద్దలు

## -కూటమి ప్రభుత్వంలో మూగజీవాలకు సంరక్షణ.. !డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.



కాజులూరు, ఏప్రిల్ 18 (శ్రీచక్ర)గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్న గడ్డిమేసిన వైసిపి పెద్దలు అని పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు అన్నారు. చేతకాని వైసీపీ పాలనలో 2022లో తిరుపతి పలమనేరు పలుచోట్ల 60 గోవులు చనిపోయిన సౌజన్యం చేశారని నాసిరకం దాన మందులు కొని కొన్నిచోట్ల గోవులు లేకుండా కూడా దాన మందులు కొన్నట్టు లెక్కలు చూపి అనేక అవినీతికి అప్పటి ప్రభుత్వం పాల్పడిందన్నారు .చనిపోయిన గోవులను నిర్దాక్షిణ్యంగా చెత్తబుట్టలో కూడా వేయడం జరిగిందని తిరుమల పవిత్రతను నాశనం చేయడమే వైసీపీ లక్ష్యంగా భావిస్తుందన్నారు ప్రస్తుత తమ కూటమి ప్రభుత్వం గోశాలలు సంరక్షించే విధంగా మంచి దాణా మంచి మందులు ఇస్తూ సక్రమమైన రీతిలో గోశాల నిర్వహించే దిశగా ప్రయత్నం చేస్తుందని చెప్పారు.అయితే 2024లో వైసీపీ ప్రభుత్వం లో 179 ఆవులు చనిపోతే కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం 40 మాత్రమే చనిపోవడం జరిగిందని వైసిపి వాళ్ళు చేసిన తప్పులన్నీ కూడా కూటమీ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు .ఆవిధానాన్ని మానుకోవాలని డాక్టర్ చప్పిడి సూచించారు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వైసీపీ ప్రభుత్వం పనిచేసింది కావున వారు ఆశిక్ష ఇప్పుడు అనుభవిస్తున్నారని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలియజేశారు కానీ ఈ సమయంలో భూమన కరుణాకర్ రెడ్డిని గోసాలకి ఆహ్వానించినా రాకుండా రోడ్డుపై బైఠాయించి రాద్ధాంతం చేయటం చాలా విడ్డూరంగా ఉందని ప్రకటనలో తెలియజేశారు.

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం






కాజులూరు, ఏప్రిల్ 18(శ్రీచక్ర)తమ న్యాయమైన సమస్యలు ప్రభుత్వం సత్వరమే పరిస్కరించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఉపాదిహమీపథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఆందోళలకు దిగారు. ప్లేకార్డులతో ప్రదర్శనలు చేస్తూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సంఘ నాయకుడు కట్టా నాగరాజు, కట్టా లోవరాజు, సత్యనారాయణ, చిన్నారి అప్పారావు, లక్ష్మి తదితరులు మాట్లాడుతూ తమ డిమాండ్ల పరిష్కారం కోసం గత కొద్దిరోజులుగా ఆందోళనలు చేపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవం లేదన్నారు. దీనిపై శుక్రవారం పెన్ డైన్ నిర్వహించి నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 28 వ తేది నుంచి నిరవదిక సమ్మెకు దిగుతామన్నారు. సమ్మె నోటీసును ఎంపీడిఓ జే .రాంబాబుకు అందజేసారు.

# టెట్ తో కలిసి డీఎస్సీ

విజయవాడ, ఏప్రిల్ 18(శ్రీచక్ర) , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈసారి డీఎస్సీని పక్కా ప్రణాళికతో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అందుకు తగ్గట్టుగానే ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి దరఖాస్తులను రెండు విభాగాలుగా స్వీకరించబోతున్నారని తెలుస్తోంది. డీఎస్సీకి అప్లై చేయాలనుకునే వాళ్లు కచ్చితంగా కొన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలి. లేకుంటే తప్పులో కాలు వేస్తారు. అంతే కాకుండా అన్ని సర్టిఫికెట్లు కూడా స్కాన్ చేసి పెట్టుకోవాలి. దరఖాస్తు టైంలోనే వాటిని అప్‌లోడ్ చేయాలి. సాధారణంగా డీఎస్సీలో విజయం సాధించిన తర్వాత పోస్టింగ్ తీసుకునే టైంలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్, పాఠశాల ఎంపికను పూర్తి చేస్తారు. కానీ ఈసారి ముందుగానే పాఠశాల ఎంపికను ఇస్తున్నారు. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే టైంలోనే మీరు ప్రభుత్వం, పురపాలక, పంచాయతీరాజ్, ఆదర్శపాఠశాలలు, ఏపీఆర్జేసీ, సంక్షేమ శాఖ నిర్వహించే పాఠశాల్లో దేనిలో ఆసక్తి చూపిస్తారో చెప్పాల్సి ఉంటుంది. దీనికి ప్రయార్టీ ఇస్తారు. దీని ఆధారంగా మీరు డీఎస్సీలో ఎంపికైన తర్వాత పోస్టింగ్ ఇస్తారు. తర్వాత మార్చుకోవడానికి వీలు ఉండదు. దీన్ని డీఎస్సీ అప్లికేషన్ పార్ట్ ఏలో పెడుతున్నారు. ఇక పార్ట్ బీలో మీ వివరాలు నమోదు చేసి సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఏడో తరగతి నుంచి బీఈడీ వరకు అన్ని సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలి. దీంతోపాటు కుల, పీహెచ్, ధ్రువీకరించే సర్టిఫికెట్లను కూడా సిద్ధం చేసుకోవాలి. అందుకే ముందుగానే వీటిని సిద్ధం చేసుకోవడం ఉత్తమం అని అధికారులు చెబుతున్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత రెవెన్యూ ఆఫీసులు కిక్కిరిసిపోతాయని అంటున్నారు. ముందుగానే అప్లై చేసుకొని సర్దంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

# ఇంటర్ టాపర్ని సత్కరించిన రవాణాధికారి శ్రీనివాస్





కాజులూరు, ఏప్రిల్ 18(శ్రీచక్ర) ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో టాపర్ గా నిలిచిన వెంకటేష్ ని కోనసీమ జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ అభినందించి, సత్కరించారు.కాజులూరు మండలం కుయ్యేరు గ్రామానికి చెందిన చల్లా వెంకటేష్ రామచంద్రపురం పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి 1000మార్కులకుగాను 982 మార్కులు సాధించాడు.ఈ సందర్భంగా కోనసీమ జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం వెంకటేష్ స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి 982 మార్కులు సాధించడం కష్టసాధ్యమని వెంకటేష్ కృషిని ప్రసంసించారు. ఎంసెట్ లో మంచి ర్యాంక్ సాధించాలని ఈసంధర్భంగా ఆయన అకాంక్షించారు. వెంకటేష్ తండ్రి కాయగూరలు విక్రయిస్తూ కుటుంబపోషణ కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా సరస్వతీపుత్రుణ్ణి కన్న తల్లితండ్రులను కూడా శ్రీ నివాస్ సన్మానించారు. ఈ సందర్భంగా తండ్రికి హెల్మెట్ జ్ఞాపికగా జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ అందించారు. రహదారి బాధ్యత ఒక సామాజిక బాధ్యతని ఇది విద్యార్థిదశ నుండి, ప్రతీ కుటుంబం నుండి ప్రారంభం కావాలని తప్పనిసరిగా వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ని భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని అదేవిధంగా 18 సం:లు పూర్తయిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన పిమ్మట మీ కుమారుడికి మోటార్ బైక్ ఇవ్వాలని ఈ బాధ్యత తల్లితండ్రులదే అని, విద్యార్థి క్షేమం కన్నా ఏదీ ముఖ్యం కాదని జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ హితవు పలికారు.

# జనసేన శ్రేణులు మున్సిపల్ కౌన్సిలర్ మద్దత్తుకు శ్రీకారం








రామచంద్రపురం, ఏప్రిల్ 18( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్ మద్దత్తు కోరుతూ జనసేన పార్టీ శ్రేణులు గత రెండు రోజులుగా తమ తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అయితే పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్లు మద్దత్తు కోసం ఇప్పటికే తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు రహస్య మంతనాలు జరుపుతున్నారన్న సమాచారంతో తాము మాత్రం ఏమీ తక్కువ కాదని జనసేన పార్టీ శ్రేణులు ఇందుకోసం సిద్ధమయ్యారు.దీంతో ఆపార్టీ శ్రేణులు రామచంద్రపురం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్ళి పట్టణంలో జరుగుతున్న పరిణామాలపై సమావేశమై తొలుత కొంతసేపు చర్చించారు.అనంతరం ఆయన స్పష్టమైన ఆదేశాలు మేరకు,జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ అధ్యక్షతన రామచంద్రపురం పట్టణంలో మున్సిపాలిటీ వరంగా జనసేన పార్టీకి సంపూర్ణ మద్దతును తెలియజేయాలని,4వవార్డ్ కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా పావని మధు, ,2వ వార్డు కౌన్సిలర్ మీనా ప్రియాంక సుధీర్ ,8వ వార్డు కౌన్సిలర్ భావాల మంగామణి వీరభద్రరావు , పదో వార్డ్ కౌన్సిలర్ తోట అమ్మాజి, తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ కోట శ్రీకన్య లను కలిసి మద్దత్తుకోరారు. అలాగే పట్టణంలో ప్రముఖులు గడి గోవిందు ,ఆర్టోష్ కంపెనీ అధినేత వర్మ, తదితరులను సైతం కలిసి జనసేన పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాస్, వడ్డీ సత్యనారాయణ ,అక్కిరెడ్డి శ్రీనివాస్ , డి .దుర్గాప్రసాద్, కే. వీరభద్రరావు, పోలిశెట్టి పెదబాబు తదితరులు మద్దత్తు కోరినవారిలో ఉన్నారు.ఇదంతా అవిశ్వాసం కోసమే నా? ఇటు టిడిపి అటు జనసేన పార్టీ శ్రేణులు ప్రత్యేకించి పట్టణంలో మున్సిపల్ కౌన్సిలర్లను మద్దతు కోరడం ఇదంతా అవిశ్వాసం కోసమేనా అంటే అవుననే చెప్పాలి.దీంతో రామచంద్రపురం పట్టణంలో గత రెండు రోజులుగా చర్చనీయవలసిందిగా మారింది. వీరు అనుకున్నది సాధిస్తే రానన్న రోజుల్లో మున్సిపల్ చైర్మన్ గిరి కూటమి ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. అయితే 28 మంది కౌన్సిలర్ గల మున్సిపాలిటీకి ఇద్దరు సభ్యులు మరణించడంతో 26 మంది కౌన్సిలర్లు ఉన్నారు .వీరిలో ఒకటి జనసేన, మరొకటి టిడిపి, ఇంకొకటి ఇండిపెండెంట్, కౌన్సిలర్లు ఉండగా ఎన్నికల ముందు టిడిపి తీర్థం పుచ్చుకున్న 6 వార్డుకి చెందిన మరో కౌన్సిలర్ మేడిశెట్టి వెంకటలక్ష్మి టిడిపి ఖాతాలో ఉన్నారు. టిడిపితో జతకట్టడానికి మరో ముగ్గురు కౌన్సిలర్లు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. అయితే దీంతో ప్రస్తుతం మద్దత్తు కూడగట్టుకోవడానికి టిడిపి జనసేన శ్రేణులు చేస్తున్న ప్రయత్నాలు ఏమేరకు పలిస్తాయో వేచి చూడాల్సిందే

# లిక్కర్ స్కామ్... అందరూ డూమ్మాలే

విజయవాడ, ఏప్రిల్ 18(శ్రీచక్ర) , ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కాం నిందితులు సిఐడీని అసుల లెక్క చేయడం లేదు. స్కాంలో కీలక నిందితులుగా చెబుతున్న ఒక్కరంటే ఒక్కరు కూడా ఇప్పటి వరకూ పోలీసుల ఎదుట విచారణకు హాజరు కాలేదు. చాలా మమందిని విచారణకు పిలుస్తూ నోటీసులు జారీ చేస్తున్నారు. కానీ పోలీసుల నోటీసుల్ని అందుకని వాటిని గౌరవించిన వారు ఒక్కరూ లేరు. తమకు ముందుగా నిర్ణయించిన పనులు ఉన్నాయని తాము .. మీరు చెప్పిన తేదీల్లో రాలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు.విజయసాయిరెడ్డికి సీఐడీ సాక్షిగా నోటీసులు జారీ చేసింది. ఆయన పద్దెనిమిదో తేదీన హాజరు కావాల్సి ఉంది. అయితే తాను పదిహేడునే వస్తానని సీఐడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. హఠాత్తుగా గురువారం ఉదయం అనివార్య కారణాలతో తాను రావడం లేదని సమాచారం ఇచ్చారు. సీఐడీ అధికారులు ఈ సమాచారాన్ని సీరియస్ గా తీసుకుంటారో లేదో కానీ.. ఆయన కోసం శుక్రవారం ఎదురు చూసే అవకాశాలు ఉన్నాయి.లిక్కర్ స్కాంలో మరో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డికి కూడా సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శనివారం విచారణకు రావాలని మిథున్ రెడ్డికి సీఐడీ సిట్ నోటీసులు పంపింది. ఆయనకు రిలీఫ్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరిస్తే సుప్రీంకోర్టుకెళ్లారు. అక్కడ ముందస్తు బెయిల్ లభించింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ మిథున్ రెడ్డి మాత్రం శనివారం తనకు చాలా పనులు ఉన్నాయని.. ఆ పనుల్లో సీఐడీ విచారణ లేదని అంటున్నారు. రాజ్ కసిరెడ్డి కోసం సీఐడీ సిట్ అధికారులు హైదరాబాద్‌లో వెదుకుతు న్నారు. ఆయన ఇళ్లు, కార్యాలయాలతో సహా బంధువుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. అయితే ఆయన దొరకలేదు. ఆయనకు నాలుగోసారి నోటీసులు జారీచేశారు. హైకోర్టులో అరెస్టు నుంచి రక్షణ లభించనప్పటి నుండి రాజ్ కసిరెడ్డి పరారీలో ఉన్నారు. రాజ్ కసిరెడ్డికి ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం దాటిపోయే అవకాశాలు దాదాపుగా ఉండవు. అంతకు ముందే ఆయన విదేశాలకు వెళ్తే ఏమీ చేయలేరు..కానీ ఆయన ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు.లిక్కర్ స్కాం చాలా సీరియస్ ఇష్యూ అని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దర్యాప్తు సంస్థల్లో మాత్రం అంత దూకుడు కనిపించడం లేదు. నోటీసులు జారీ చేస్తున్నారు కానీ.. ఒక్కరంటే ఒక్కరూ హాజరు కాకపోవడం.. దర్యాప్తు సంస్థలు కూడా అతం సీరియస్ గా తీసుకోకపోవడం చర్చనీయాంశమవుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో మద్యం విధానం పేరుతో జరిగింది ఘోరమైన దోపిడీ అని టీడీపీ మొదటి నుంచి ఆరోపిస్తోంది. మద్యం విధానం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని చీప్ లిక్కర్ ను అత్యంత ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల్ని నిలువు దోపిడీ చేశారని అనేక సార్లు మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ఒక్క పాత బ్రాండ్ అమ్మకానికి లేదు. అన్నీ వైసీపీ నేతల డిస్టిలరీల్లో తయారయ్యే ఊరూపేరూ లేని మద్యాన్ని అమ్మారు. టార్గెట్లు పెట్టి మరీ అమ్మించారు. వాటిలో విష రసాయనాలు ఉన్నాయని నివేదికలు వచ్చినా పట్టించుకోలేదు. నగదు లావాదేవీలు మాత్రమే జరిపారు. మద్యం దుకాణాల్లో వైసీపీ నేతలు మాత్రమే ఉన్నారు. మద్యం తయారీ , రవాణా, అమ్మకాలు మొత్తం వైసీపీ గుప్పిట్లో ఉన్నాయి. మద్యం ఎవరు తయారు చేశారు..ఎవరి గుప్పిట్లో తయారీ ఉంది.. వంటి వివరాలన్నీ బయటకు వచ్చాయి. స్వయంగా ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా గతంలో బయట పెట్టారు. ఇప్పటికే కేంద్రానికి లెక్క లేనన్ని ఫిర్యాదులు అందాయి. ఆధారాలతో సహా టీడీపీ ఫిర్యాదు చేసింది. రఘురామ స్వయంగా ల్యాబుల్లో మద్యాన్ని టెస్టులు చేయించి రిపోర్టులు కేంద్రానికి సమర్పించారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రముఖ మద్యం కంపెనీలు కూడా .. కేంద్రానికి ఫిర్యాదు చేశాయి. గడిచిన ఐదేళ్లలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు. దీంతోపాటు విద్యుత్ సెక్టార్‌లో స్మార్ట్ మీటర్లు, ఖఖంల్లో భారీ కుంభకోణాలు జరిగినట్లు బీజేపీ నేతలు చంద్రబాబుకు సూచించినట్లు చెప్పారు. సాంఘీక సంక్షేమ శాఖలోనూ అవినీతి జరిగిందని, వైసీపీ అవినీతిపై సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ నేతలు వెల్లడించారు.

లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆమె లేఖ రాశారు. ఈ మేరకు.. లిక్కర్ పేరుతో వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని, ఏపీలో నాణ్యమైన లిక్కర్ అందించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. పురందేశ్వరి ప్రధానంగా లిక్కర్ కేసుపైనే దృష్టి పెట్టారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోగానే బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న వాసుదేవరెడ్డి పారిపోయే ప్రయత్నం చేశారు. తనతో పాటు చాలా రికార్డుల్ని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆయన దొరికిపోయారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ కేసు నమోదయింది. రైల్వే సర్వీస్‌కు చెందిన ఆయనను వైసీపీ నేతలు ఏపీకి పిలిపించి.. ఆయన కేంద్రంగానే మద్యం దందా చేశారు. వేల కోట్ల ఈ మద్యం స్కాంలో మొత్తం వాసుదేవరెడ్డినే ప్రధాన పాత్రధారి అనే అనుమానాలు . అయితే ఆయన కేవలం సంతకాలకే పరిమితమని.. కొంత కమిషన్ ఇచ్చి మిగతా అంతా నాటి ప్రభుత్వ పెద్దలే తీసుకునేవారని ఆయన సీఐడీ అధికారులకు వాంగ్మూలం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. తన జీవితం కూడా పూర్తిగా జైలుకు పరిమితమవుతుందన్న అంచనాతో ఆయన మొత్తం వివరాలు బయట పెట్టేందుకు సిద్ధమయ్యారని అయన అప్రూవర్ గా మారుతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఐదేళ్ల పాటు సాగిన దోపిడీ వ్యవహారం అంతా పూసగుచ్చినట్లుగా వివరించి... అసలు నిందితుల్ని జైలుకు పంపి.. తాను బయటపడేందుకు ఏపీబీసీఎల్ మాజీ ఎడీ వాసుదేవరెడ్డి సిద్ధమయ్యారని అంటున్నారు. ఏపీలో దర్యాప్తు సంస్థలు లిక్కర్ కేసుపై దర్యాప్తు చేస్తే.. అది కక్షసాధింపుగా ప్రచారం చేస్తారు. కానీ సీఐడీ విచారణలో వాసుదేవరెడ్డి వద్ద దొరికిన సాక్ష్యాలకు.. తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో సీబీఐ విచారణచేయిస్తే.. అసలు కింగ్ పిన్ దొరికిపోతారని టీడీపీ నేతలు భావిస్తున్నారు. తాము కక్షసాధింపులకు పాల్పడ్డారనే అపవాదు రాకుండానేరుగా సీబీఐ విచారణకు సిఫారసు చేసే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ నేతలు కూడా ఇదే స్కాంలో విచారణ కోసం పట్టుబడుతూండటంతో.. చంద్రబాబు కూడా సీబీఐకి అప్పగిస్తేనే మంచిదన్న ఆలోచనకు వచ్చినట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ తోసంబంధం ఉన్న అరబిందో శరత్ చంద్రారెడ్డి కంపెనీ కూడా ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించినట్లుగా ఇప్పటికే పత్రాలు బయటకు వచ్చాయి. అనుకున్నట్లుగా జరిగితే జగన్మోహన్ రెడ్డి పై సీబీఐ ఫ్రెష్ కేసులు రెడీ చేయడం ఖాయమేనని అనుకోవచ్చు.

# లిక్కర్ స్కామ్... అందరూ డూమ్మాలే

విజయవాడ, ఏప్రిల్ 18, ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ స్కాం నిందితులు సిఐడీని అసలు లెక్క చేయడం లేదు. స్కాంలో కీలక నిందితులుగా చెబుతున్న ఒక్కరంటే ఒక్కరు కూడా ఇప్పటి వరకూ పోలీసుల ఎదుట విచారణకు హాజరు కాలేదు. చాలా మమందిని విచారణకు పిలుస్తూ నోటీసులు జారీ చేస్తున్నారు. కానీ పోలీసుల నోటీసుల్ని అందుకని వాటిని గౌరవించిన వారు ఒక్కరూ లేరు. తమకు ముందుగా నిర్ణయించిన పనులు ఉన్నాయని తాము .. మీరు చెప్పిన తేదీల్లో రాలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు.విజయసాయిరెడ్డికి సీఐడీ సాక్షిగా నోటీసులు జారీ చేసింది. ఆయన పద్దెనిమిదో తేదీన హాజరు కావాల్సి ఉంది. అయితే తాను పదిహేడునే వస్తానని సీఐడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. హఠాత్తుగా గురువారం ఉదయం అనివార్య కారణాలతో తాను రావడం లేదని సమాచారం ఇచ్చారు. సీఐడీ అధికారులు ఈ సమాచారాన్ని సీరియస్ గా తీసుకుంటారో లేదో కానీ.. ఆయన కోసం శుక్రవారం ఎదురు చూసే అవకాశాలు ఉన్నాయి.లిక్కర్ స్కాంలో మరో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డికి కూడా సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శనివారం విచారణకు రావాలని మిథున్ రెడ్డికి సీఐడీ సిట్ నోటీసులు పంపింది. ఆయనకు రిలీఫ్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరిస్తే సుప్రీంకోర్టుకెళ్లారు. అక్కడ ముందస్తు బెయిల్ లభించింది. విచారణకు సహకరించాలని సుప్రీంకోర్టు చెప్పింది. కానీ మిథున్ రెడ్డి మాత్రం శనివారం తనకు చాలా పనులు ఉన్నాయని.. ఆ పనుల్లో సీఐడీ విచారణ లేదని అంటున్నారు. రాజ్ కసిరెడ్డి కోసం సీఐడీ సిట్ అధికారులు హైదరాబాద్‌లో వెదుకుతు న్నారు. ఆయన ఇళ్లు, కార్యాలయాలతో సహా బంధువుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. అయితే ఆయన దొరకలేదు. ఆయనకు నాలుగోసారి నోటీసులు జారీచేశారు. హైకోర్టులో అరెస్టు నుంచి రక్షణ లభించనప్పటి నుండి రాజ్ కసిరెడ్డి పరారీలో ఉన్నారు. రాజ్ కసిరెడ్డికి ఇప్పటికే లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఆయన దేశం దాటిపోయే అవకాశాలు దాదాపుగా ఉండవు. అంతకు ముందే ఆయన విదేశాలకు వెళ్తే ఏమీ చేయలేరు..కానీ ఆయన ఎక్కడున్నారో కూడా ఎవరికీ తెలియదు.లిక్కర్ స్కాం చాలా సీరియస్ ఇష్యూ అని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దర్యాప్తు సంస్థల్లో మాత్రం అంత దూకుడు కనిపించడం లేదు. నోటీసులు జారీ చేస్తున్నారు కానీ.. ఒక్కరంటే ఒక్కరూ హాజరు కాకపోవడం.. దర్యాప్తు సంస్థలు కూడా అతం సీరియస్ గా తీసుకోకపోవడం చర్చనీయాంశమవుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో మద్యం విధానం పేరుతో జరిగింది ఘోరమైన దోపిడీ అని టీడీపీ మొదటి నుంచి ఆరోపిస్తోంది. మద్యం విధానం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుని చీప్ లిక్కర్ ను అత్యంత ఎక్కువ ధరలకు అమ్ముతూ ప్రజల్ని నిలువు దోపిడీ చేశారని అనేక సార్లు మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ఒక్క పాత బ్రాండ్ అమ్మకానికి లేదు. అన్నీ వైసీపీ నేతల డిస్టిలరీల్లో తయారయ్యే ఊరూపేరూ లేని మద్యాన్ని అమ్మారు. టార్గెట్లు పెట్టి మరీ అమ్మించారు. వాటిలో విష రసాయనాలు ఉన్నాయని నివేదికలు వచ్చినా పట్టించుకోలేదు. నగదు లావాదేవీలు మాత్రమే జరిపారు. మద్యం దుకాణాల్లో వైసీపీ నేతలు మాత్రమే ఉన్నారు. మద్యం తయారీ , రవాణా, అమ్మకాలు మొత్తం వైసీపీ గుప్పిట్లో ఉన్నాయి. మద్యం ఎవరు తయారు చేశారు..ఎవరి గుప్పిట్లో తయారీ ఉంది.. వంటి వివరాలన్నీ బయటకు వచ్చాయి. స్వయంగా ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి కూడా గతంలో బయట పెట్టారు. ఇప్పటికే కేంద్రానికి లెక్క లేనన్ని ఫిర్యాదులు అందాయి. ఆధారాలతో సహా టీడీపీ ఫిర్యాదు చేసింది. రఘురామ స్వయంగా ల్యాబుల్లో మద్యాన్ని టెస్టులు చేయించి రిపోర్టులు కేంద్రానికి సమర్పించారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు ఫిర్యాదు చేశారు. గతంలో ప్రముఖ మద్యం కంపెనీలు కూడా .. కేంద్రానికి ఫిర్యాదు చేశాయి. గడిచిన ఐదేళ్లలో వివిధ శాఖల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు. దీంతోపాటు విద్యుత్ సెక్టార్‌లో స్మార్ట్ మీటర్లు, ఖఖంల్లో భారీ కుంభకోణాలు జరిగినట్లు బీజేపీ నేతలు చంద్రబాబుకు సూచించినట్లు చెప్పారు. సాంఘీక సంక్షేమ శాఖలోనూ అవినీతి జరిగిందని, వైసీపీ అవినీతిపై సీబీఐ, ఈడీలకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ నేతలు వెల్లడించారు. లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు ఆమె లేఖ రాశారు. ఈ మేరకు.. లిక్కర్ పేరుతో వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని, ఏపీలో నాణ్యమైన లిక్కర్ అందించాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. పురందేశ్వరి ప్రధానంగా లిక్కర్ కేసుపైనే దృష్టి పెట్టారు. వైసీపీ ప్రభుత్వం ఓడిపోగానే బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా ఉన్న వాసుదేవరెడ్డి పారిపోయే ప్రయత్నం చేశారు. తనతో పాటు చాలా రికార్డుల్ని తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆయన దొరికిపోయారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ కేసు నమోదయింది. రైల్వే సర్వీస్‌కు చెందిన ఆయనను వైసీపీ నేతలు ఏపీకి పిలిపించి.. ఆయన కేంద్రంగానే మద్యం దందా చేశారు. వేల కోట్ల ఈ మద్యం స్కాంలో మొత్తం వాసుదేవరెడ్డినే ప్రధాన పాత్రధారి అనే అనుమానాలు . అయితే ఆయన కేవలం సంతకాలకే పరిమితమని.. కొంత కమిషన్ ఇచ్చి మిగతా అంతా నాటి ప్రభుత్వ పెద్దలే తీసుకునేవారని ఆయన సీఐడీ అధికారులకు వాంగ్మూలం ఇచ్చినట్లుగా తెలుస్తోంది. తన జీవితం కూడా పూర్తిగా జైలుకు పరిమితమవుతుందన్న అంచనాతో ఆయన మొత్తం వివరాలు బయట పెట్టేందుకు సిద్ధమయ్యారని అయన అప్రూవర్ గా మారుతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఐదేళ్ల పాటు సాగిన దోపిడీ వ్యవహారం అంతా పూసగుచ్చినట్లుగా వివరించి... అసలు నిందితుల్ని జైలుకు పంపి.. తాను బయటపడేందుకు ఏపీబీసీఎల్ మాజీ ఎడీ వాసుదేవరెడ్డి సిద్ధమయ్యారని అంటున్నారు. ఏపీలో దర్యాప్తు సంస్థలు లిక్కర్ కేసుపై దర్యాప్తు చేస్తే.. అది కక్షసాధింపుగా ప్రచారం చేస్తారు. కానీ సీఐడీ విచారణలో వాసుదేవరెడ్డి వద్ద దొరికిన సాక్ష్యాలకు.. తమ వద్ద ఉన్న సాక్ష్యాలతో సీబీఐ విచారణచేయిస్తే.. అసలు కింగ్ పిన్ దొరికిపోతారని టీడీపీ నేతలు భావిస్తున్నారు. తాము కక్షసాధింపులకు పాల్పడ్డారనే అపవాదు రాకుండానేరుగా సీబీఐ విచారణకు సిఫారసు చేసే అవకాశాలు ఉన్నాయి. బీజేపీ నేతలు కూడా ఇదే స్కాంలో విచారణ కోసం పట్టుబడుతూండటంతో.. చంద్రబాబు కూడా సీబీఐకి అప్పగిస్తేనే మంచిదన్న ఆలోచనకు వచ్చినట్లుగా చెబుతున్నారు. అదే సమయంలో.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ తోసంబంధం ఉన్న అరబిందో శరత్ చంద్రారెడ్డి కంపెనీ కూడా ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించినట్లుగా ఇప్పటికే పత్రాలు బయటకు వచ్చాయి. అనుకున్నట్లుగా జరిగితే జగన్మోహన్ రెడ్డి పై సీబీఐ ఫ్రెష్ కేసులు రెడీ చేయడం ఖాయమేనని అనుకోవచ్చు.

## మరో వివాదంలో దువ్వాడ

శ్రీకాకుళం, ఏప్రిల్ 18, సిక్కోలు రాజకీయాల్లో దువ్వాడ శ్రీనివాస్ రూటే సెపరేటు. వైసీపీ నేతగా ఉన్న ఆయన రోజుకో వివాదంలో చిక్కుకుంటూ పాలిటిక్స్ లో హాట్ టాపిగ్గా మారుతున్నారు. ఇప్పటికే కుటుంబ వివాదంలో చిక్కుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారమే రేపారు. అది కాస్తా సర్దుమనిగిందకునేలోపే?తాజాగా ఆయన తీసుకున్న డాక్టరేట్ పెద్ద దుమారమే రేపింది.ఊరు పేరు లేని యూనివర్శిటి, యూజీసీ అనుమతి లేని యూనివర్శిటి నుండి డాక్టరేట్ తీసుకున్నారంటూ ఆయన ప్రత్యర్థులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ చేశారట. ఆ వివాదం ముగిసేలోపే ఆయన ఇంటికి పవర్ కట్ మరో వివాదంగా మారింది. దువ్వాడ శ్రీనివాస్ ఇంటి కరెంట్ బిల్లులు కట్టలేదని పవర్ కట్ చేశారట విద్యుత్ శాఖ



అధికారులు. దీంతో ఆ అధికారికి ఫోన్ చేసిన దువ్వాడ..నోటికి ఎంత వస్తే అంతలా మాట్లాడారంటా. దళిత అధికారిపై ఇలా దుర్భాషలేంటంటూ లీకైన ఆడియో ఇప్పుడు వైరల్ గా మారింది.ఇలా దువ్వాడ ఏం చేసినా అది వివాదాలకు, కాంట్రవర్సీలకు దారి తీస్తుండటం ఇటు వైసిపి అధిష్టానానికే కాదు అటు ఆయన అనుచరులకు సైతం మింగుడు పడటంలేదట. దువ్వాడను నిత్యం వివాదాలు వెంటాడుతుండడంతో పార్టీ అధిష్టానం కూడా ఆయనపై చర్యలకు దిగుతోంది.కుటుంబ వివాదంతో పార్టీకి భారీగా డ్యామేజి అవుతుందని భావించిన వైసిపి ఆయన్ని టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించింది. ఆ బాధ్యతలను?ఇటీవల ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన పేరాడ తిలక్ కి అప్పగించారు. దీంతో అప్పటి నుండి దువ్వాడ శ్రీనివాన్ పార్టీకి అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారట. పార్టీ కార్యక్రమాలకు పిలుపునిచ్చినా కూడా వాటికి దూరంగా ఉంటూ సొంత వ్యవహారాలనే చక్కబెట్టుకుంటున్నారంట. అంతేకాదు దువ్వాడ భార్య వాణి సైతం దువ్వాడకు చెక్ పెట్టేందుకు టెక్కలి వైసీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ తో కలిసి పనిచేస్తున్నారంట. ఓ వైపు కుటుంబ వివాదాలు..మరో వైపు వరుసగా చుట్టుముడుతున్న కాంట్రవర్శిలు..ఇలా దువ్వాడకు ముందు నుయ్యి..వెనక గొయ్యిలా మారిందంటున్నారు ఆయన కేడర్. వరుస వివాదాలు వెంటాడుతున్న దువ్వాడ ప్రస్తుతం తన సహచరి దివ్వల మాదురితో కలిసి వస్త్ర వ్యాపారాన్ని ప్రారంభించారంట. అక్కడ బిజిగా ఉంటూనే కాంట్రవర్శిలకు మాత్రం కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తూనే ఉన్నారు దువ్వాడ శ్రీనివాస్.

## జలాల్ పూర్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం


భువనగిరి,గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవాలంటే సుమారు రెండు నెలలు పట్టేది కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక కేవలం పది రోజుల్లో రైతుకు మద్దతు ధర తో ధాన్యం కొనుగోలు చేసి రైతుల అకౌంట్లోకి వెంటనే డబ్బులు జమ చేస్తున్నామన్నారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సన్న ధాన్యం కు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ప్రజాపాలన అందిస్తుందని భూధాన్ పోచంపల్లి జలాల్ పూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభిన, అనంతరం పోచంపల్లి పట్టణంలో సుమారు తొమ్మిది కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు?. భూదాన్ జయంతి వజ్రోత్సవాల్లో భాగంగా భూ భారతి - భూదాన్ భూముల సమస్యలకు పరిష్కారం పై అవగాహన సదస్సులో పాల్గొనీ,జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భూదాన్ చేసిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## గోశాలలో ఏం జరుగుతోంది...

తిరుమల, ఏప్రిల్ 18, తిరుమల గోశాలలో భారీ సంఖ్యలో ఆవులు చనిపోయాయని వైసీపీ ఆరోపణలు చేస్తుంటే అలాంటివి జరగలేదని టీటీడీతోపాటు , కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. తిరుమలలో ఉన్న శ్రీవెంకటేశ్వర గోసంరక్షణ శాలను 1956లో ఏర్పాటు చేశారు. గోవులను రక్షించేందుకు, తిరుమలలో వినియోగించే పాలు ఇతర ఉత్పత్తుల కోసం ఇక్కడ ఈ గోశాలను ఏర్పాటు చేశారు. దీని నిర్వహణ కోసం 2004లో శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టును ఏర్పాటు చేశారు. దీన్ని మొదట డైరీ ఫామ్‌గా స్టార్ట్ చేశారు. తిరుపతికి సమీపంలో 400 ఎకరాల్లో ఉంది గోశాల. ఈ గోవులకు సంబంధించిన పూర్తి బాధ్యతలు టీటీడీ చూసుకుంటుంది. ఇప్పుడు 200లకుపైగా ఆవులు ఉన్నాయనే మరో మూడు వందలు రాబోతున్నట్టు టీటీడీ అధికారులు చెబుతున్నారు. వాటి సంరక్షణకు మాత్రం పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు టీటీడీ చెబుతోంది. ఇక్కడి ఆవుల పరిరక్షణకు ప్రత్యేకంగా లేటెస్ట్ ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బందిని నియమించారు. ఈ గోశాలలో రోజుకు నాలుగు వేల లీటర్ల వరకు పాలు ఉత్పత్తి అవుతున్నట్టు తెలుస్తోంది. టీటీడీకి చాలా మంది భక్తులు భారీగా విరాళాలు ఇస్తుంటారు. కొందరు నగదు రూపంలో మరికొందరు ఆభరణాల రూపంలో ఇంకొందరు భూముల రూపంలో విరాళాలు ఇస్తుంటారు. మరికొందరు భక్తులు గోవులను కూడా స్వామికి సమర్పిస్తుంటారు. టీటీడీకి ఆవులను దానం చేయడానికి ఓ ప్రక్రియ ఉంటుంది. హుండీలో డబ్బులు వేసినంత ఈజీగా ఇది ఉండదు. మీరు అవును దానం చేయాలంటే ముందుగా టీటీడీ కాల్ సెంటర్ 0877-22777777 నెంబర్‌కు పోన్ చేయాల్సి ఉంటుంది. వారికి పూర్తి వివరాలు చెప్పి అపాయింట్మెంట్ తీసుకోవాలి. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ లేదా టీటీడీ అధికారులను సంప్రదించవచ్చు. లేకుంటే శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణ ట్రస్ట్ ను కూడా సంప్రదించి ఆవులు దానం చేయవచ్చు. టీటీడీ తీసుకొచ్చిన గోవింద తిరుపతి తిరుమల యాప్ ద్వారా కూడా వివరాలు పొందుపరిచి గోవులను దానం చేయవచ్చు. ఇలా అపాయింట్మెంట్ తీసుకున్న తర్వాత మీరు దానం చేయాలనుకునే ఆవును గోశాలకు తరలించాలి. ఇలా తరలించిన ఆవులకు అక్కడి అధికారులు రకరకాల పరీక్షలు చేస్తారు. బ్రూసెల్లోసిస్ పరీక్షల్లో నెగటివ్ వచ్చే ఆవు ఆరోగ్యంగా ఉంటేనే స్వీకరిస్తారు. అందులోనీ దేశీయ జాతి అవులను మాత్రమే దానంగా స్వీకరిస్తారు. గోవులతోపాటు నగదు విరాళం ఇచ్చే వాళ్లకు గోకులాష్టమిరోజున గోపూజలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు. ప్రత్యేక దర్శనం కూడా ఉంటుంది. తిరుమల స్వామి వారికి రెగ్యులర్‌గా జరిగే పూజల్లో ఈ గోశాల నుంచి ఉత్పత్తి అయ్యే పదార్థాలనే ఎక్కువగా వాడుతుంటారు. తిరుమల గోశాల నుంచి వచ్చే పంచగవ్య ఉత్పత్తులను నమామి గోవింద పేరుతో విక్రయిస్తున్నారు.

## యాక్టివ్ పాలిటిక్స్ లోకి విజయసాయి

నెల్లూరు ఏప్రిల్ 18, రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్వయంగా ప్రకటించి వైసీపీకి రాజీనామా చేసిన ఆపార్టీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజకీయ పునరాగమనంపై ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. కేంద్రంలోని బీజేపీ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్న విజయసాయిరెడ్డి ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నారు.అయితే విజయసాయిరెడ్డి ఇన్నాళ్లా పొలిటికల్ కెరియర్ పై ఆడిన దోబూచులాటకు అతి త్వరలోనే ఎండ్ కార్డ్ పడే అవకాశం ఉంది. సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 22వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తారు. వచ్చే మే నెల 9న ఎన్నిక నిర్వహిస్తారు. విజయసాయిరెడ్డి..రాజ్యసభ సస్పెన్స్ ఎపిసోడ్ విషయంలో ఓ స్పష్టత రానుంది.



ఎందుకంటే వైసీపీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన తర్వాత తాను వ్యవసాయం చేసుకుంటానని సాయిరెడ్డి చెప్పినా బీజేపీ నుంచి ఆయన కచ్చితంగా రాజ్యసభకు వెళ్తారనే టాక్ రాజకీయవర్గాల్లో తెగ జరుగుతోంది. ఇటీవల కొద్ది రోజుల క్రితం మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా ఇదే తరహాలో కామెంట్ చేయడంతో మరింత ఆసక్తికరంగా మారింది.ఈ విషయమై ఇప్పటి వరకు బీజేపీ మాత్రం ఎలాంటి ప్రకటనగానీ..మాటగానీ మాట్లాడలేదు. కానీ కమలం పార్టీలో కూడా ఇవే తరహా గుసగుసలు, చర్చలు తెగ వినిపిస్తున్నాయంట. దీంతో సాయిరెడ్డి రాజ్యసభకు వెళ్లడం ఖాయమనే టాకే చాలా మందిలో వ్యక్తమవుతోందట. వాస్తవానికి వైసీపీకి రాజీనామా చేసిన సమయంలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని ప్రచారం జరిగింది. కానీ, ఆయన అప్పట్లో ఆ ప్రచారాన్ని ఖండించారు.దక్షిణ భారతదేశంలో బలపడాలని చూస్తున్న బీజేపీ.. ఏపీలో వీలైనంత ఎక్కువ మందిని సమీకరించుకోవాలని ప్లాన్ చేస్తోందన్న టాక్ నడుస్తోంది. దీంతో విజయసాయిరెడ్డిని బీజేపీలో చేర్చుకుని ఆయన రాజీనామా చేసిన స్థానం నుంచే మళ్లీ రాజ్యసభకు పంపాలని కమలం పార్టీ ప్లాన్ చేస్తోందన్న టాక్ రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. ఆయనను బీజేపీలో చేర్చుకుని ఏపీలో వైసీపీ అసమ్మతి నేతలను పార్టీలోకి లాగాలని బీజేపీ ప్లాన్ చేస్తోందట.అంతేకాదు..ఈ ప్రాంతంలో పలుకుబడి ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుని వచ్చే ఎన్నికల నాటికి ప్రధాన పోటీదారుగా అవతరించాలని కమలం పార్టీ ప్రణాళికలు రచిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే టీడీపీని, జనసేనను విపరీతంగా విమర్శించిన సాయిరెడ్డికి రాజ్యసభ టిక్కెట్ ఇస్తామని బీజేపీ చెబితే దానికి కూటమి అధినేత అయిన చంద్రబాబు ఒప్పుకుంటారా లేదా అన్న చర్చ జరుగుతోంది. ఒకవేళ ఓకే చెప్తే బీజేపీ తరపున విజయసాయిరెడ్డి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.వైసీపీలో ఉండగా, విజయసాయిరెడ్డిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వాటిపై ఓ పక్క సిట్..మరో పక్క సీఐడి విచారణ కొనసాగుతోంది. లిక్కర్ స్కాంలో తనకు సంబంధం లేదని, ఆ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ అప్పట్లోనే పెద్ద బాంబు పేల్చారు

## టెట్ తో కలిసి డీఎస్సీ

విజయవాడ, ఏప్రిల్ 18, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈసారి డీఎస్సీని పక్కా ప్రణాళికతో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అందుకు తగ్గట్టుగానే ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి దరఖాస్తులను రెండు విభాగాలుగా స్వీకరించబోతున్నారని తెలుస్తోంది. డీఎస్సీకి అప్లై చేయాలనుకునే వాళ్లు కచ్చితంగా కొన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలి. లేకుంటే తప్పులో కాలు వేస్తారు. అంతే కాకుండా అన్ని సర్టిఫికెట్లు కూడా స్కాన్ చేసి పెట్టుకోవాలి. దరఖాస్తు టైంలోనే వాటిని అప్‌లోడ్ చేయాలి. సాధారణంగా డీఎస్సీలో విజయం సాధించిన తర్వాత పోస్టింగ్ తీసుకునే టైంలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్, పాఠశాల ఎంపికను పూర్తి చేస్తారు. కానీ ఈసారి ముందుగానే పాఠశాల ఎంపికను ఇస్తున్నారు. డీఎస్సీకి దరఖాస్తు చేసుకునే టైంలోనే మీరు ప్రభుత్వం, పురపాలక, పంచాయతీరాజ్, ఆదర్శపాఠశాలలు, ఏపీఆర్జేసీ, సంక్షేమ శాఖ నిర్వహించే పాఠశాల్లో దేనిలో ఆసక్తి చూపిస్తారో చెప్పాల్సి ఉంటుంది. దీనికి ప్రయార్టీ ఇస్తారు. దీని ఆధారంగా మీరు డీఎస్సీలో ఎంపికైన తర్వాత పోస్టింగ్ ఇస్తారు. తర్వాత మార్చుకోవడానికి వీలు ఉండదు. దీన్ని డీఎస్సీ అప్లికేషన్ పార్ట్ ఏలో పెడుతున్నారు. ఇక పార్ట్ బీలో మీ వివరాలు నమోదు చేసి సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఏడో తరగతి నుంచి బీఈడీ వరకు అన్ని సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలి. దీంతోపాటు కుల, పీహెచ్, ధ్రువీకరించే సర్టిఫికెట్లను కూడా సిద్ధం చేసుకోవాలి. అందుకే ముందుగానే వీటిని సిద్ధం చేసుకోవడం ఉత్తమం అని అధికారులు చెబుతున్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత రెవెన్యూ ఆఫీసులు కిక్కిరిసిపోతాయని అంటున్నారు. ముందుగానే అప్లై చేసుకొని సద్ధంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. మొదటి నుంచి చెబుతున్నట్టుగానే 16,347 ఉద్యోగాలతో నార్మల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఈ మధ్య ప్రకటించిన 2,260 ప్రత్యేక విద్య టీచర్ పోస్టులను తర్వాత భర్తీ చేస్తారు. ఈ రెండింటిని కలపడం లేదని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ప్రిపేర్ అయ్యేందుకు స్పెషల్ బీఈడీ విద్యార్థులకు సమయం ఇచ్చేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వారం రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్న ప్రభుత్వం 45 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయనుంది. టెట్ పెట్టి చాలా కాలం అవుతున్నందున రెండూ కలిపి నిర్వహించాలని డిమాండ్ అభ్యర్థుల నుంచి వస్తోంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం డీఎస్సీ మాత్రవే నిర్వహించాలని చూస్తోంది. ఇప్పటికే ఆలస్యమైనందున రెండింటినీ కలిపే ఆలోచన లేనట్టుగానే చెబుతోంది.

## తంబళ్లపల్లిలో తమ్ముళ్ల డిష్యూం.. డిష్యూం

తిరుపతి, ఏప్రిల్ 18, అన్నమయ్య జిల్లా టీడీపీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. కొంతకాలంగా రెండువర్గాల మధ్య నివురుకప్పిన నిప్పులా ఉన్న వర్గ విభేదాలు ఇప్పుడు రచ్చకెక్కడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి.జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఎదుటే ఢీ అంటే ఢీ అంటూ రెండువర్గాలకు చెందిన తెలుగు తమ్ముళ్లు ఘర్షణకు దిగారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన టీడీపీ శ్రేణుల సమావేశానికి మంత్రి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఓవైపు మాజీ ఎమ్మెల్యే శంకర్ వర్గీయులు, మరోవైపు టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్ర రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నినాదాలు చేశారట. అయితే రెండు వర్గాలకు ఎంతగా నచ్చజెప్పినప్పటికీ వారు వినకపోవడంతో మంత్రి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారంట. ఈ వివాదాన్ని టీడీపీ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది.తంబళ్లపల్లి టీడీపీలో వర్గ విభేదాలు ఎందుకొచ్చాయి? సొంతపార్టీలోనే ఒకరంటే మరొకరికి పడని పరిస్థితి ఎందుకు వచ్చిందనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిగ్గా మారింది. ఈ వివాదం ఎందుకు మొదలైంది..? ఎక్కడ మొదలైందనేది ఓసారి చూస్తే ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో కొనసాగుతున్న అసెంబ్లీ నియోజకవర్గం తంబళ్లపల్లి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 చోట్ల టిడిపి విజయం సాధించగా..పుంగనూరు, తంబళ్లపల్లి ఈ రెండు స్థానాలను మాత్రం కోల్పోయింది.పుంగనూరులో వైసీపీ నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజయం సాధించగా?తంబళ్లపల్లిలో పెద్దిరెడ్డి స్వయాన సోదరుడు ద్వారకనాథ రెడ్డి విజయం సాధించారు. 2014లో టీడీపీ తరపున శంకర్ యాదవ్ ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందగా..2019, 2024 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు వైసిపి ఈ స్థానాన్ని దక్కించుకుంది. అప్పటి వరకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ టికెట్ ఆశించినా జయచంద్ర రెడ్డి అనే కొత్త నేతకు టికెట్ ఇవ్వడంతో ఆయన 10వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత జయ చంద్రా రెడ్డి, శంకర్ యాదవ్ మధ్య విభేదాలు మొదలయ్యాయట.ఎన్నికల తర్వాత తంబళ్లపల్లి వ్యవహారం టీడీపీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారిందట. శంకర్ యాదవ్, జయ చంద్రారెడ్డిలు ఇద్దరు ఒకే పార్టీలోనే ఉన్నా రెండు వర్గాలుగా విడిపోవడంతో కొంత సమస్యగా మారింది. ఇద్దరూ తమ వర్గాలను అదుపులో పెట్టే ప్రయత్నం చేసినప్పటికీ అప్పుడప్పుడూ వారు బలప్రదర్శనకు ప్రయత్నిస్తూనే ఉన్నారంట.దీంతో ఇద్దరు నేతల మధ్య రాజీ కుదిరించేందుకు పార్టీ అధిష్టానం ప్రయత్నిస్తోంది. అన్నమయ్య జిల్లా మంత్రిగా ఉన్న రాంప్రసాద్ రెడ్డి తంబళ్లపల్లి వ్యవహారాన్ని చెక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్టీ కోసం ఇద్దరూ కలిసి పనిచేయకపోతే అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని పార్టీ పెద్దలు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నారంట. ఈ వ్యవహారాన్ని చిలికి చిలికి గాలివానలాగా మార్చొద్దని పార్టీ కోసం ఇద్దరూ సర్దుకుపోవాలని సూచిస్తున్నారంట.తంబళ్లపల్లిలో పార్టీని గాటిన పెట్టేందుకు టిడిపి అధిష్టానం సీరియస్ గా ప్రయత్నిస్తోంది. అయితే ఈ ఇద్దరిలో ఎవరో ఒకరిని జిల్లా పార్టీ ఇన్చార్జిగా ప్రకటించడమా లేక ఇద్దరినీ కాదని మరొక నేతను తెరపైకి తేవడమా లాంటి ప్రత్యామ్నాయాలపై పార్టీ హైకమాండ్ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

### ఇద్దరు చిన్నారులను కాపాడిన తిరుమల పోలీసులు

తిరుమలవరాహస్వామి అతిథి గృహం పార్కింగ్ వద్ద ఊపిరి ఆడకకుండా కారులో ఉన్న చిన్నారులను పోలీసులు కాపాడారు. టాక్సీ డ్రైవర్లు కారులో ఉన్న చిన్నారులను గుర్తించారు. వెంటనే తిరుమల ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కారు అద్దాలను పగలకొట్టి చిన్నారులను రక్షించారు. వెంటనే తిరుమల అశ్విని ఆస్పత్రికి తరలించారు. చిన్నారుల తల్లిదండ్రులు నడకమార్గంలో రావడంతో పెద్దనాన్న గంగయ్య పిల్లలను నిర్లక్ష్యంగా కారులో వదిలివెళ్లినట్లు గుర్తించారు. చిన్నారులను నిర్లక్ష్యంగా వదిలివెళ్లిన చిన్నారుల పెద్దనాన్నపై ట్రాఫిక్ సిబ్బంది పోలీసులకు పిర్యాదు చేసారు.



# స్పోర్ట్స్ న్యూస్

# కేఎల్ రాహుల్ కూతురి పేరు రివీల్.. అర్థమేంటో తెలుసా?




బాలీవుడ్ హీరోయిన్ అతియా శెట్టి, క్రికెటర్ కేఎల్ రాహుల్ దంపతులకు ఇటీవల కూతురు పుట్టిన సంగతి తెలిసిందే. టీమిండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ శుక్రవారం తన 33వ పుట్టిన రోజును జరుపుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో కేఎల్ రాహుల్ ఓ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని కేఎల్ రాహుల్, బాలీవుడ్ నటి అతియా శెట్టి దంపతులు ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. ఆ పోస్ట్ లో తమ కూతురి పేరును రివీల్ చేశారు. ఆ చిన్నారికి "ఇవారా విపుల రాహుల్" అని పేరు పెట్టినట్లు పోస్ట్ లో కేఎల్ రాహుల్ తెలిపాడు. భార్య అతియా శెట్టి, కూతురు ఇవారాతో ఉన్న క్యూట్ ఫోటోను కేఎల్ రాహుల్ పోస్ట్ చేశాడు.ఆ పేరుకు అర్థాన్ని కూడా ఈ జంట తెలిపింది. ఇవారా అంటే 'భగవంతుని గిఫ్ట్' అని.. అలాగే 'విపుల' కు అర్థం సంరక్షకుడు అని.. ఇక చివర ఉన్న రాహుల్ అంటే తన తండ్రి పేరు అని అతియా శెట్టి రాసుకొచ్చారు. ఈ మేరకు అతియా శెట్టి ఇన్ స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ షేర్ చేశారు. ఈ క్రమంలో కేఎల్ రాహుల్, అతియా దంపతులకు అభిమానులు మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇదిలా ఉండగా.. కేఎల్ రాహుల్-అతియా శెట్టి దంపతులు మార్చి 24న తల్లిదండ్రులయ్యారు. కేఎల్ రాహుల్ సతీమణి అతియా శెట్టి పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చారు. అతియా శెట్టికి కూతురు పుట్టడంతో తాతయ్య సునీల్ శెట్టి సంతోషం వ్యక్తం చేశారు. మనవరాలు పుట్టిన తర్వాత తన జీవితం మారిపోయిందన్నారు. కేఎల్ రాహుల్, అతియా శెట్టిలు జనవరి 23, 2023లో వివాహ బంధంతో ఒక్కటయ్యారు.

# అంపైర్ల జీతం ఎంతంటే..?


ఐపీఎల్ 2025 సీజన్ సక్సెస్‌ఫుల్‌గా సాగుతోంది. ఇప్పటికే ఈ టోర్నీలో సగం మ్యాచ్‌లు పూర్తయ్యాయి. అనూహ్యమైన ఫలితాలతో ఈ సీజన్ ఇప్పటికే అభిమానులను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అయితే క్రికెట్‌లో అంపైర్ల పాత్ర చాలా కీలకం. మ్యాచ్ సక్రమంగా జరిగేలా, ఆటగాళ్లందరూ రూల్స్ పాటించేలా చూడటం వారి పని. ఏది ఏమైనా ఈ ఆటలో అంపైర్లదే తుది నిర్ణయం. డీఆర్ఎస్ ద్వారా ఆన్‌ఫీల్డ్ అంపైర్ల నిర్ణయాలను సవాలు చేయవచ్చు. కానీ మూడో అంపైర్ నిర్ణయాన్ని సవాల్ చేసే అవకాశం లేదు.టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత అంపైర్ల నిర్ణయాలపై కూడా నిఘా ఉంది. కొన్నిసార్లు అంపైర్లు తీసుకునే నిర్ణయాలు మ్యాచ్ ఫలితాలను శాసిస్తాయి. కాబట్టి వరల్డ్ బెస్ట్ లీగ్ అయిన ఐపీఎల్‌లో అత్యుత్తమ అంపైర్లను మాత్రమే ఎంపిక చేస్తారు. అంతర్జాతీయ క్రికెట్ తరహాలోనే ఐపీఎల్‌లో కూడా ప్రతీ మ్యాచ్‌కు నలుగురు అంపైర్లు బాధ్యతలు నిర్వర్తిస్తారు.ఈ నలుగురిలో ఇద్దరూ ఆన్ ఫీల్డ్



అంపైర్లుగా బాధ్యతలు నిర్వర్తించగా.. మరొకరు టీవీ అంపైర్‌గా వ్యవహరిస్తారు. టెక్నాలజీ సాయంతో నిర్ణయాలను సమీక్షించడంతో పాటు కచ్చితమైన ఫలితాలను వెల్లడిస్తాడు. ఇంకొకరు ఫోర్త్ అంపైర్‌గా ఉంటారు. ఫోర్త్ అంపైర్ ఆన్‌ఫీల్డ్ అంపైర్లకు రిజర్వ్ అంపైర్‌గా ఉంటాడు. మైదానంలో అంపైర్లకు సాయం చేయడం.. ఆటగాళ్లతో పాటు వారి బ్యాట్లను తనిఖీ చేయడం వంటి పనులు చేస్తాడు. ఆన్‌ఫీల్డ్ అంపైర్ గాయపడినా.. అసౌకర్యానికి గురైనా.. నాలుగో అంపైర్ బాధ్యతలు చేపడుతాడు. మెగా వేలం ద్వారా ఆటగాళ్లకు ఫ్రాంచైజీలు జీతాలు అందిస్తుండగా.. ఫీల్డ్ అంపైర్లకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ వేతనాలు అందిస్తోంది. అసలు ఒక్కో అంపైర్ ఎంత సంపాదిస్తున్నాడో తెలుసుకుందాం.?ఐసీసీ ఎలైట్ అంపైర్లకు ఒక్కో మ్యాచ్‌కు రూ.1,98,000 ఫీజుతో పాటు రూ. 12,500 అలవెన్స్ కింద అందజేస్తున్నారు. ఐసీసీ ఎలైట్ అంపైర్లు అంటే అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో అంపైరింగ్ చేసేవారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఐసీసీ ఎలైట్ ప్యానెల్ నుంచి మైకేల్ గాఫ్, క్రిస్ గాఫెనీ,అడ్రైన్ హోల్డ్‌స్టాక్‌లు మాత్రమే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఐసీసీ ఎలైట్ అంపైర్లు ఓ సీజన్ పేరిట దాదాపు రూ. 7,33,000 వేతనం పొందుతారు.ఎఖఒ 2025: ఆరెంజ్ ఆర్మీకి బ్యాడ్ న్యూస్..పాట్ కమిన్స్ జట్టును వీడనున్నాడా?"ఎఖఒ 2025: ఆరెంజ్ ఆర్మీకి బ్యాడ్ న్యూస్..పాట్ కమిన్స్ జట్టును వీడనున్నాడా?"దేశవాళీ క్రికెట్‌లో అంపైరింగ్ చేస్తున్నవారిని డెవలప్‌మెంట్ అంపైర్లుగా పిలుస్తారు. మరింత అనుభవం పొందేందుకు వీరికి ఐపీఎల్‌లో అంపైరింగ్ చేసే అవకాశం కల్పిస్తారు. డెవలప్‌మెంట్ అంపైర్లు ఒక్కో మ్యాచ్‌కు రూ. 59,000 ఫీజు పొందుతారు. ఈసారి బీసీసీఐ కొత్తగా ఏడుగురు డేవలప్‌మెంట్ అంపైర్లకు అవకాశం కల్పించింది. స్వరూపానంద కన్నూర్, అభిజీత్ భట్టాచార్య, పరషార్ జోషి, అనిష్ సహస్రాబుద్దే, కెయుర్ కెల్కర్, కౌశిక్ గాంధీ, అభిజిత్ బెనర్జీలు డేవలప్‌మెంట్ అంపైర్లుగా వ్యవహరిస్తున్నారు. వీరికి వెటరన్ అంపైర్లు ఎస్ రవి, సీకే నందన్‌లను మెంటార్లుగా బీసీసీఐ నియమించింది.అంపైర్లకు వేతనంతో పాటు హోటల్ అకామిడేషన్‌ను ఐపీఎల్ నిర్వాహకులే ఏర్పాటు చేస్తారు. ఫ్రాంచైజీ క్రికెట్ లీగ్స్‌లో ఐపీఎల్ అంపైర్లే అత్యధిక వేతనం పొందుతున్నారు. మిగతా ఫ్రాంచైజీ లీగ్‌లతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. మంచి ట్రాక్ రికార్డ్ ఉండటంతో పాటు అనుభవం ఉన్నవారినే ఐపీఎల్ అంపైర్లుగా ఎంపిక చేస్తారు.

# ఇంకోసారి 300 పరుగులు అంటే మూతి పగులుద్ది ..!

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు టైటిల్ ఫేవరేట్స్‌లో ఒకటిగా కనిపించింది. డిఫెండింగ్ రన్నరప్ హోదాతో పాటు విధ్వంసకర బ్యాటర్లు జట్టులో ఉండటంతో ఆరెంజ్ ఆర్మీ ఈ సారి టైటిల్ గెలవడం పక్కా అని అంతా అనుకున్నారు. అందరి అంచనాలకు తగ్గట్లుగానే సన్‌రైజర్స్ హైదరాబాద్.. తొలి మ్యాచ్‌లోనే 286 పరుగుల రికార్డ్ స్కోర్‌తో భారీ విజయాన్నందుకుంది. ఈ గెలుపుతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు తిరుగులేదని, పరుగుల రికార్డులన్నీ బద్దలవుతాయని ఫ్యాన్స్ భావించారు.ఈ సారి సన్‌రైజర్స్ హైదరాబాద్ 300 పరుగుల రికార్డ్ అందుకుంటుందని కూడా ధీమా వ్యక్తం చేశారు. 300 లోడింగ్ అంటూ సోషల్ మీడియా వేదికగా రచ్చ చేశారు. కానీ ఆ తర్వాత జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లో సన్ రైజర్స్ హైదరాబాద్ అనూహ్య పరాజయాలను ఎదుర్కొంది. తొలి మ్యాచ్‌లో అదరగొట్టిన హైదరాబాద్ బ్యాటర్లు, ఆ తర్వాత జరిగిన నాలుగు మ్యాచ్‌ల్లో తేలిపోయారు. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఇషాంత్ కిషాన్, నితీశ్ కుమార్ రెడ్డి,హెన్రిచ్ క్లాసెన్ వంటి అరవీర భయంకరమైన బ్యాటర్లు బౌండరీలు బాదేందుకు తడబడ్డారు.బ్యాటింగ్ వైఫల్యానికి బౌలింగ్ విభాగం కూడా తోడవ్వడంతో సన్‌రైజర్స్ పరాజయాల పరంపర కొనసాగింది. అయితే పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఐదో మ్యాచ్‌లో మాత్రం సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు జూలు విధిల్చారు. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ విధ్వంసంతో 246 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 9 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది.దాంతో ఆరెంజ్ ఆర్మీ అభిమానుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. జట్టు ఫామ్‌లోకి వచ్చిందని, ఇక నుంచి



ప్రత్యర్థులకు దబిడిదిబిడేనని కామెంట్ చేశారు. ముంబై ఇండియన్స్‌తో వాంఖడే వేదికగా జరిగే మ్యాచ్‌లో 300 పక్కా అంటూ హల్‌ఛల్ చేశారు. అభిమానులను మరింత రెచ్చగొట్టేలా మాజీ క్రికెటర్లు సైతం 300 పక్కా అంటూ పోస్టులు పెట్టారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ మాజీ క్రికెటర్ కమ్ కోచ్, సౌతాఫ్రికా దిగ్గజం డేల్ స్టేయిన్.. అయితే రాసి పెట్టుకోండి ఏప్రిల్ 17న ఐపీఎల్‌లో 300 స్కోర్ నమోదవుతుందని ఓఎ లబ గాఖీఊ మ్యాచ్‌ను ఉద్దేశించి ట్వీట్ చేశాడు. కానీ ఈ మ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ బ్యాటర్లు పరుగులు చేసేందుకు ఇబ్బంది పడ్డారు. 17వ ఓవర్ వరకు ఒక్క సిక్సర్ కూడా కొట్టలేకపోయారు. దాంతో ఈ మ్యాచ్‌లో 162 పరుగులే చేసిన సన్‌రైజర్స్ 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.ఈ పరాజయం నేపథ్యంలో డేల్ స్టేయిన్‌ను నెటిజన్లు ఆడుకుంటున్నారు. జస్ట్ 138 రన్స్ దూరంలో 300 మిస్సైందని సెటైర్లు పేల్చుతున్నారు. కొందరైతే ఇంకోసారి 300 పరుగులు అంటే మూతి పగులుద్ది అని ఘాటుగా కామెంట్ చేస్తున్నారు. జట్టు నిండా విధ్వంసకర బ్యాటర్లున్నా.. సరైన స్ట్రోక్ ప్లేయర్ లేడనేది వాస్తవం. పరిస్థితులకు తగ్గట్లు ఆడే సోయి కూడా ఆరెంజ్ ఆర్మీ బ్యాటర్లకు లేదు.నిన్న ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ బ్యాటర్లే అనవసర షాట్లు ఆడి వికెట్లు పారేసుకున్నారు. సన్‌రైజర్స్ బ్యాటర్ల ఉరుకులాటకు తగ్గట్లు వైడ్ యార్కర్స్, స్లోయర్, కట్టర్స్ సంధించిన ముంబై ఇండియన్స్ ఆశించిన ఫలితం రాబట్టింది. ఆరెంజ్ ఆర్మీ బౌలింగ్ విభాగం అయితే మరీ నాసిరకంగా తయారైంది. మహమ్మద్ షమీ వైఫల్యం జట్టు కొంపముంచుతోంది. గతంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ లోస్కోరింగ్ గేమ్స్‌లో కూడా విజయం సాధించింది. 118 పరుగుల స్వల్ప లక్ష్యాన్నికూడా ఆ జట్టు కాపాడుకుంది. కానీ ఇప్పుడు 200 పరుగులు చేసినా.. గెలుస్తామనే గ్యారెంటీ లేదు. సరైన బౌలర్లు లేకపోవడమే ఇందుకు కారణం.సందీప్ శర్మ, భువనేశ్వర్ కుమార్,నటరాజన్, మార్కో జాన్సెన్ వంటి స్టార్ బౌలర్స్‌ను హైదరాబాద్ జట్టు వేలంలో వదులుకుంది. కానీ బ్యాటర్ల మోజులో పడి వారిని భర్తీ చేసే ఆటగాళ్లను తీసుకోలేకపోయింది. ఏది ఏమైనా 300 పరుగుల మోజులో పడి సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు సర్వ నాశనం అవుతుందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

# హిట్ మ్యాన్ రిటైర్మెంట్ ప్రకటించడం మంచిది: వీరేంద్ర సెహ్వాగ్

ముంబై క్రికెట్ దిగ్గజం రోహిత్ శర్మ పదవీ విరమణ వయస్సు దాటి ఆడటంపై భారత మాజీ ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్ విమర్శలు గుప్పించాడు. గత 10 సీజన్లలో ఒకే ఒక్కసారి 400 పరుగులు చేశానని చెప్పిన రోహిత్ శర్మ.. రాబోయే మ్యాచ్‌లలో తన విధానాన్ని కొంచెం మార్చుకుని పరుగులు జోడించాలని కూడా సలహా ఇచ్చాడు. ఐపీఎల్‌లో ముంబై లెజెండ్ రోహిత్ శర్మ పేలవ ఫామ్ కొనసాగుతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై అద్భుతంగా ప్రారంభించిన రోహిత్ శర్మ 3 సిక్సర్లు కొట్టిన తర్వాత భారీ స్కోరు సాధిస్తాడని భావించారు. కానీ ఎప్పటిలాగా 16 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేసి ఔట్ అయ్యాడు.ఈ సీజన్ లో ఇప్పటివరకు ఆడిన 6 ఇన్నింగ్స్ లో రోహిత్ శర్మ కేవలం 82 పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ శర్మ గత 22 ఇన్నింగ్స్ లలో 6 సార్లు మాత్రమే 20 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. మిగిలిన 16 ఇన్నింగ్స్ లలో రోహిత్ శర్మ బ్యాట్ నుంచి 20 పరుగులకు మించలేదు. దీంతో హిట్ మ్యాన్ అభిమానులు తీవ్ర నిరాశను వ్యక్తం చేస్తున్నారు. దీని ఫలితంగా ఈ సీజన్ చివరిలో రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. రోహిత్ శర్మ తన రిటైర్మెంట్ ప్రకటించాల్సిన సమయం ఇప్పటికే ఆసన్నమైందని క్రికెట్ లెజెండ్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. అభిమానులు సంతోషంగా ఉన్నప్పుడు రోహిత్ శర్మ తప్పుకోవడం మంచిదని ప్రకటించాడు. ఎందుకంటే భవిష్యత్తులో అభిమానులు "ఇక చాలు.. రిటైర్ అవ్వండి" అని చెప్పడం ప్రారంభిస్తారని చెప్పుకొచ్చాడు.గత పదేళ్లలో రోహిత్ శర్మ ఒకే ఒక్కసారి 400 కంటే ఎక్కువ పరుగులు చేశాడని.. రోహిత్ ప్రతి సీజన్ లో 500 నుంచి 700 పరుగులు సాధించాలని ఆశించే ఆటగాడు కాదని సెహ్వాగ్ అన్నాడు. రోహిత్ భారత జట్టు కెప్టెన్ గా ఉన్నప్పుడు పవర్ ప్లేలో దాడి చేయడానికి, పరుగులు సాధించడానికి ఆడాడని చెప్పుకొచ్చారు. జట్టు కోసం త్యాగాలు చేశాడు.

# సీఎస్కే జట్టులోకి బేబీ ఏబీ డివిలియర్స్?



చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం ఐపీఎల్ 2025 సీజన్‌లో పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. 7 మ్యాచ్‌లు ఆడి 5 ఓడిపోయింది. సీఎస్కే కెప్టెన్ గా ఉన్న రుతురాజ్ గాయం కారణంగా నిష్క్రమించిన అనంతరం అతడి స్థానంలో 17ఏళ్ల ఆయుష్ మాద్రేను ఎంపిక చేస్తారని వార్తలు వచ్చాయి. ఈ పరిస్థితిలో సీఎస్కే జట్టులో ఒక విదేశీ ఆటగాడి స్థానం ఖాళీగా ఉంది. ఈ క్రమంలో సీఎస్కే జట్టు విదేశీ ఆటగాళ్లను ఎంపిక చేస్తుందని తెలుస్తోంది. ముఖ్యంగా వేలంలో దక్షిణాఫ్రికా ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ ను సీఎస్కే జట్టులోకి తీసుకుంటుందని సమాచారం. 21 ఏళ్ల డెవాల్డ్ బ్రెవిస్ ముంబై ఇండియన్స్ తరపున 10 మ్యాచ్‌లు ఆడాడు.ఫ్యాన్స్ బేబీ ఏబీ డెవిలియర్స్ అని పిలుచుకునే డెవాల్డ్ బ్రెవిస్ ఇటీవల దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌లో 12 మ్యాచ్‌లు ఆడి 291 పరుగులు చేశాడు. డెవాల్డ్ బ్రెవిస్ 48 సగటుతో 184 స్ట్రైక్ రేటుతో బ్యాటింగ్ చేశాడు. ఈ క్రమంలోనే డెవాల్డ్ బ్రెవిస్ సీఎస్కే జట్టుకు ఎంపిక చేయబడతాడని అంచనాలు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితితో ఆ దక్షిణాఫ్రికా క్రికెటర్ డెవాల్డ్ బ్రెవిస్ ఇన్‌స్టాలో యెల్లో కలర్ ఇమేజ్‌ను పోస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. దీంతో డెవాల్డ్ బ్రెవిస్ ఐపీఎల్ లో సీఎస్కే జట్టులో చేరనున్నాడా.. అనే సందేహాలు మొదలయ్యాయి. సీఎస్కే డెవాల్డ్ బ్రెవిస్ ను జట్టులో చేర్చుకుందా అనే ప్రశ్న కూడా తలెత్తింది.ఫ్యాన్స్ బేబీ ఏబీ డెవిలియర్స్ అని పిలుచుకునే డెవాల్డ్ బ్రెవిస్ ఇటీవల దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌లో 12 మ్యాచ్‌లు ఆడి 291 పరుగులు చేశాడు. డెవాల్డ్ బ్రెవిస్ 48 సగటుతో 184 స్ట్రైక్ రేటుతో బ్యాటింగ్ చేశాడు. ఈ క్రమంలోనే డెవాల్డ్ బ్రెవిస్ సీఎస్కే జట్టుకు ఎంపిక చేయబడతాడని అంచనాలు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితితో ఆ దక్షిణాఫ్రికా క్రికెటర్ డెవాల్డ్ బ్రెవిస్ ఇన్‌స్టాలో యెల్లో కలర్ ఇమేజ్‌ను పోస్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. దీంతో డెవాల్డ్ బ్రెవిస్ ఐపీఎల్ లో సీఎస్కే జట్టులో చేరనున్నాడా.. అనే సందేహాలు మొదలయ్యాయి. సీఎస్కే డెవాల్డ్ బ్రెవిస్ ను జట్టులో చేర్చుకుందా అనే ప్రశ్న కూడా తలెత్తింది.ఒక విదేశీ ఆటగాడు గాయపడ్డాడని చెప్పి జట్టులోకి చేర్చుకుంటారనే అనుమానం కూడా ఉంది. డెవాల్డ్ బ్రెవిస్ సీఎస్కేలో చేరితే జట్టు బ్యాటింగ్ బలం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే పలువురు సీఎస్కే అభిమానులు సోషల్ మీడియా వేదిక బ్రెవిస్ కు స్వాగతం చెబుతున్నారు. అయితే డెవాల్డ్ బ్రెవిస్ నిజంగానే సీఎస్కేలో చేరుతారా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే సీఎస్కే జట్టుకు ఇంకా 7 మ్యాచ్ లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఇదిలా ఉండగా.. ఈ మార్పు అమలు చేస్తే డెవాల్డ్ బ్రెవిస్ జట్టులో చేరినా ఎటువంటి ప్రయోజనం ఉండదని కొందరు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. బేబీ ఏబీ డివిలియర్స్ గా పాపులరైన డెవాల్డ్ బ్రెవిస్ గతంలో ముంబై ఇండియన్స్ తరపున ఆడాడు.

# ధోనీ ఉంటే నాకు మనశ్శాంతి ఉండదు! - రోహిత్ శర్మ

ఐపీఎల్ 2025లో హై వోల్టేజ్ ఫైట్‌కు రంగం సిద్ధమైంది. లీగ్ చరిత్రలో చెరో ఐదు సార్లు ఛాంపియన్స్ గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ - ముంబై ఇండియన్స్ తలపడేందుకు సిద్ధమయ్యాయి. వాంఖెడె స్టేడియం వేదికగా ఈ బ్లాక్ బాస్టర్ మ్యాచ్ జరగనుంది. ఈ రెండు జట్ల మధ్య పోరులో లెజెండ్స్ ధోనీ, రోహిత్ శర్మనే ప్రత్యేక ఆకర్షణ. ఈ సందర్భంగా మహీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు హిట్ మ్యాన్.ఈ ఐపీఎల్ సీజన్‌లో రోహిత్ అంతగా ఆకట్టుకోలేకపోతున్నాడు. గత ఏడాది కెప్టెన్సీ నుంచి తప్పుకున్న అతడు.. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ గా మాత్రమే బరిలోకి దిగుతున్నాడు. ఇప్పటివరకు 6 మ్యాచ్‌లలో కేవలం 82 పరుగులు మాత్రమే చేశాడు. సగటు 13.67 మాత్రమే ఉంది. ఇక రీసెంట్ గా సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై జరిగిన మ్యాచ్‌లోనూ అతడు భారీ స్కోర్ చేయలేకపోయాడు. 16 బంతుల్లో 26 పరుగులు చేశాడు. కానీ ఉన్నది కాసేపే అయినా తన స్ట్రోక్‌ప్లేను కాస్త చూపించాడు. అందులో 3 సిక్సర్లు ఉన్నాయి. ఇక ధోనీ విషయానికొస్తే.. ఇప్పటివరకు ఆడిన 7 మ్యాచుల్లో 43.33 సగటుతో 130 పరుగులు చేశాడు. అందులో 10 ఫోర్లు, 8 సిక్సులు ఉన్నాయి. రెండు మ్యాచుల్లో మెరుపు వేగంతో కళ్లు చెదిరే స్టంపింగ్ కూడా చేశాడు.ఈ సీజన్ లో మరోసారి సీఎస్కే వర్సెస్ ముంబయి ఇండియన్స్ తలపడేందుకు సిద్ధమయ్యాయి. ఏప్రిల్ 20న మ్యాచ్ జరగనుంది. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ.. "ధోనీ చాలా కాలం పాటు సారథిగా ఉన్నాడు. ఎన్నో మ్యాచ్‌లు, ఎన్నో ట్రోఫీలు గెలిచాడు. కాబట్టి అతడిపై ఆడుతుంటే ఏ మాత్రం రిలాక్స్ గా ఉండలేము. ధోనీతో అంత ఈజీ కాదు. అతడు ఉన్నప్పుడు మ్యాచును అతడి నుంచి మనవైపు తిప్పుకోవడం అంత సులభం కాదు. ఏ సమయంలోనైనా అతడు గేమ్‌ను తన ఆధీనంలోకి తీసేసుకుంటాడు. కాబట్టి అతడు ఉంటే మ్యాచు జరిగినంత సేపు పూర్తి అలర్ట్‌గా ఉండాలి. రిలాక్స్ అస్సలు అవ్వకూడదు." అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# డయాబెటిస్‌పై ఇవన్నీ అపోహలు మాత్రమే, నిజమని నమ్మొద్దు




డయాబెటిస్.. ఈ దీర్ఘకాళిక వ్యాధి బారిన పడితే దీన్ని వదిలించుకోవడం చాలా కష్టం. ఈ మధ్య చాలా మంది మధుమేహం బారిన పడుతున్నారు. దీన్ని నియంత్రణలో ఉంచుకోవడానికి రోగులు చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. జీవితాంతం తీవ్ర ఇబ్బంది పెట్టే ఈ వ్యాధి రాకుండా జాగ్రత్త పడాలంటే ముందుగానే దీని గురించి ఆవగాహన పెంచుకోవాలి. అలాగే ఈ వ్యాధి పట్ల నెలకొన్న అపోహల గురించి తెలుసుకోవడం కూడా ముఖ్యమే. మరి ఈ అపోహలేవో ఇప్పుడు తెలుసుకుందాం. చక్కెర తినకపోతే డయాబెటిస్ రాదు! అధిక చక్కెర తీసుకోవడం హానికరం కానీ ఇది డయాబెటిస్ కు దారి తీసే ఏకైక కారణం అని చెప్పడం తప్పు. టైప్ 1 మధుమేహం జెనిటిక్స్, ఇతర కారకాల వల్ల వస్తుంది. టైప్ - 2 మధుమేహం పేలవమైన లైఫ్ స్టైల్ వల్ల వస్తుంది. కేలరీలు అధికంగా ఉండే ఆహారం బరువు పెరగడానికి కారణం అవుతుంది. అధిక బరువు ఉండడం వల్ల టైప్ - 2 మధుమేహం వచ్చే అవకాశం పెరుగుతుంది ఇండియన్ టాయిలెట్ యా వెస్ట్రన్ టాయిలెట్.. మలబద్ధకం, పైల్స్ సమస్య రావొద్దంటే ఏది వాడాలి?ఇండియన్ టాయిలెట్ యా వెస్ట్రన్ టాయిలెట్.. మలబద్ధకం, పైల్స్ సమస్య రావొద్దంటే ఏది వాడాలి? మధుమేహం వస్తే ప్రాణాలేం పోవు! అలాగే మధుమేహం ప్రాణాంతకం కాదనే ఓ అపోహ ఉంటుంది. కానీ ఏ రకమైన మధుమేహం అయినా సరిగా నియంత్రణలో ఉంచుకోకపోతే ప్రాణాలకే ముప్పు రావచ్చు. ఆయుష్ష తగ్గి జీవితం నరకంగా మారవచ్చు. లావుగా ఉన్న వాళ్లకే డయాబెటిస్ వస్తుంది! లావుగా ఉన్న వాళ్లకి డయాబెటిస్ ఎక్కువగా వస్తుందని అనుకుంటారు. కానీ సన్నగా ఉన్న వారు కూడా చక్కెర వ్యాధి బారిన పడతారు ఊబకాయం అనేది టైప్ - 2కి లేదా ఇతర డయాబెటిస్ కు ప్రత్యక్ష కారణం కాదు. కానీ ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే సరైన బరువును మెయింటైన్ చేయాలి. అలాగే తప్పనిసరిగా వ్యాయామం చేస్తే మంచిది. సరైన వ్యాయామం, సరైన ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చు. వైద్యుల సూచన మేరకు మధుమేహ వ్యాధి గ్రస్తులు పలు రకాల పండ్లను తినొచ్చు. డయాబెటిస్ ఉన్న వాళ్లు వ్యాయామం చేయకూడదు! అన్ని రకాల మధుమేహం ఒకటేనని చాలా మంది భావిస్తారు. అన్నిటికీ ఒకే చికిత్స అని అనుకుంటారు. కానీ అది తప్పు. ఇక టైప్ 1, టైప్ 2, గెస్టేషనల్ డయాబెటిస్ వంటి రకరకాల మధుమేహ వ్యాధులు చాలా మందిని ప్రపంచ వ్యాప్తంగా వేధిస్తున్నాయి. టైప్ - 2 డయాబెటిస్ మన దేశంలో చాలా కామన్ అయిపోయింది. ఎక్కువ మంది ఈ వ్యాధతోనే బాధపడుతున్నారు. వెల్లుల్లిపాయలు, లవంగాలు ఇలా తింటే బెడ్‌పై రెండింతలు రాణించొచ్చు..వెల్లుల్లిపాయలు, లవంగాలు ఇలా తింటే బెడ్‌పై రెండింతలు రాణించొచ్చు.. ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఈ వ్యాసాన్ని రాయడం జరిగింది. కచ్చితత్వానికి, విశ్వసనీయతకు ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. ఃనీశ్రీటబఎిఎ ఎవశ్రీబీణబీ ఈ వ్యాసానికి సంబంధించిన ఏ విషయాన్నీ నిర్ధారించడంలేదు. ఈ వ్యాసం ఉద్దేశం సమాచారం అందించడం మాత్రమే. ఏదైనా పాటించే ముందు సంబంధిత నిపుణుల సలహా తీసుకోగలరు.


## ఇక నుంచి జుట్టు తడిగా ఉన్నప్పుడు ఈ తప్పులు చేయకండి...లేకపోతే త్వరలో బట్టతల వచ్చేస్తుంది...



జుట్టు సంరక్షణ చేయడం అంత తేలికైన పని కాదు. ముఖ్యంగా నేటి బిజీ జీవనశైలి, చెడు వాతావరణం మరియు కాలుష్యం జుట్టు ఆరోగ్యం మరియు పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. దీని వల్ల చాలా మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. జుట్టు రాలిపోయే సమస్యకు చాలా కారణాలున్నాయి. అంతే కాకుండా మనం చేసే కొన్ని పొరపాట్లు కూడా జుట్టుపై ప్రభావం చూపుతాయి. చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడు దువ్వెనను ఉపయోగిస్తారు. తడి జుట్టు అత్యంత బలహీనంగా ఉంటుందని మనందరికీ తెలుసు. తడి జుట్టుతో మనం తెలియకుండా చేసే తప్పులు జుట్టును దారుణంగా డ్యామేజ్ చేస్తాయి. ఆ తప్పులు ఏమిటో ఈ కథనంలో మీకు అందించాము. అది చదివి తెలుసుకొని మళ్ళీ ఆ తప్పులు చేయకండి. తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి!తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! తడి జుట్టు దువ్వడం చాలా మంది జుట్టు తడిగా ఉన్నప్పుడే దువ్వుకుంటారు. ఇలా తడి జుట్టు మీద దువ్వెన వాడితే వెంట్రుకలు ఎక్కువగా పాడవుతాయి. కాబట్టి మీరు మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మరియు జుట్టు రాలడాన్ని నివారించాలనుకుంటే, దువ్వే ముందు జుట్టు పూర్తిగా ఆరిపోయే వరకు వేచి ఉండండి. బన్ ఆర్ పోనీటైల్ చాలా మంది మహిళలు తలస్నానం చేసిన తర్వాత జుట్టును గట్టిగా కట్టుకుంటారు. ముఖ్యంగా పనికి వెళ్లే మహిళలు ఇలాంటి తప్పులు ఎక్కువ చేస్తుంటారు. తడి జుట్టును అల్లినప్పుడు, జుట్టు మరింత దెబ్బతింటుంది. కాబట్టి మళ్లీ ఈ తప్పు చేయవద్దు. లేదంటే జుట్టు గుబ్బలుగా రాలిపోతుంది. ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి!ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి! జుట్టు రుద్దడం తలస్నానం చేసిన తర్వాత మేము తరచుగా టవల్ తో జుట్టును ఆరబెట్టుకుంటాము. అయితే ఇకపై మీ జుట్టును అలా ఊడదీయకండి. ఎందుకంటే దీని వల్ల ఎక్కువ పగుళ్లు మరియు చిక్కులు ఏర్పడతాయి. మీరు మీ జుట్టును ఆరబెట్టాలనుకుంటే, మెత్తటి గుడ్డతో ఆరబెట్టండి. హెయిర్ డ్రైయర్ ఉపయోగించడం ఈ రోజుల్లో, చాలా మంది తమ జుట్టును ఆరబెట్టడానికి వారి ఇళ్లలో హెయిర్ డ్రయ్యర్‌ను కలిగి ఉన్నారు. జుట్టు ఆరబెట్టేది తడి జుట్టును ఆరబెట్టడానికి. కానీ ఈ హెయిర్ డ్రైయర్ నుండి వెలువడే వేడి గాలి బలహీనమైన స్థితిలో ఉన్న తడి జుట్టును దెబ్బతీస్తుంది. కాబట్టి వీలైనంత వరకు జుట్టును సహజంగా ఆరబెట్టండి. తడి జుట్టుతో నిద్రపోకూడదు చాలా మంది రాత్రిపూట స్నానం చేస్తారు. అలా తలస్నానం చేసే వారు పూర్తిగా ఆరకుండా తడి జుట్టుతో నిద్రపోతారు. మీరు ఇలా తడి జుట్టుతో నిద్రపోతే, దిండు ఎక్కువగా రుద్దుతుంది, తద్వారా అధిక జుట్టు డ్యామేజ్ అవుతుంది. తడి జుట్టు మీద హెయిర్‌స్ప్రేని నివారించండి తడి జుట్టు మీద ఎప్పుడూ ఉపయోగించకూడని ఉత్పత్తులలో ఇది ఒకటి. మీరు తడి జుట్టుపై హెయిర్‌స్ప్రేని ఉపయోగించినప్పుడు, ఫలితం కరకరలాడే, పొరలుగా ఉండే జుట్టు మరియు మీరు కోరుకునేది కాదు. కాబట్టి, ఆశించిన ఫలితాన్ని పొందడానికి హెయిర్‌స్ప్రేని వర్తించే ముందు మీ జుట్టు పూర్తిగా పొడిగా ఉందని నిర్ధారించుకోండి.

## ఈ కారణంగా, మీకు జుట్టు గుత్తులుగా రాలిపోవచ్చు... దాన్ని నివారించడానికి 'ఇది' ప్రయత్నించండి!

ఒత్తిడి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని మనందరికీ తెలుసు. అయితే ఇది జుట్టు రాలే సమస్యలను కూడా కలిగిస్తుందని మీకు తెలుసా? సాధారణంగా, జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ సాధారణ సమస్య. ప్రతి ఒక్కరూ కొన్నిసార్లు ఒత్తిడికి గురికావడం సాధారణం, అది పని లేదా కుటుంబం. ఆ సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రయత్నించండి. అవును, ఒత్తిడి మీ మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది లేదా మీ నిద్ర విధానాలను ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి మీ జుట్టు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి!తొడల లోపలి దురద,రాషెస్? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! మీరు జుట్టు రాలడం సమస్యను ఎదుర్కొంటుంటే, జుట్టును తిరిగి పెంచడంలో మీకు సహాయపడే కొన్ని హోం రెమెడీస్ ఇక్కడ ఉన్నాయి. ఒత్తిడి వల్ల వచ్చే జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు తిరిగి పెరగాలంటే ఏం చేయాలో ఈ కథనంలో తెలుసుకోండి. ఒత్తిడి మరియు జుట్టు నష్టం జుట్టు రాలడం అనేది అనేక విధాలుగా ఒత్తిడికి సంబంధించినదని తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. ఒత్తిడిఅనే పరిస్థితిని కలిగిస్తుంది. ఇది ఒక రకమైన జుట్టు రాలడాన్ని సూచిస్తుంది. ఇది చాలా నెలలు జుట్టు రాలడానికి దారితీస్తుంది. అలోపేసియా అరేటా అలోపేసియా అరేటా అనేది తలపై మరియు శరీరంలోని ఇతర భాగాలపై జుట్టు రాలడానికి కారణమవుతుంది. ఒత్తిడి స్వయం ప్రతిరక్షక ప్రతిచర్యను ప్రేరేపిస్తుంది కాబట్టి, ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఏ రాశివారు ఏ విషయాల్లో ఒత్తిడికి గురవుతారంటే?ఏ రాశివారు ఏ విషయాల్లో ఒత్తిడికి గురవుతారంటే? ఒత్తిడి కొన్ని రకాల జుట్టు రాలడాన్ని పెంచుతుంది. మీకు ఆండ్రోజెనెటిక్ అలోపేసియా (మగ లేదా ఆడ బట్టతల) లేదా పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (ఖఅూా) వంటి హార్మోన్ లేదా జన్యు సంబంధిత సమస్య ఉంటే, ఒత్తిడి పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. జుట్టును పాడు చేస్తుంది పెరిగిన ఒత్తిడి మీ జుట్టుకు హాని కలిగిస్తుంది. ఒత్తిడికి గురైనప్పుడు, మీరు మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోరు. అలాగే జుట్టును లాగడం లేదా కట్టుకోవడం వల్ల జుట్టు మరింత దెబ్బతింటుంది. జుట్టు రాలడానికి దారితీసే ఇలాంటి ప్రవర్తనలకు దూరంగా ఉండాలి. కానీ, జుట్టు రాలడం అంతా ఒత్తిడికి సంబంధించినది కాదని నిపుణుడు పేర్కొన్నాడు. ఇతర అంతర్లీన వైద్య పరిస్థితులు లేదా జన్యుపరమైన అంశాలు కూడా మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడానికి వీటిలో ఏదైనా ఒక కారణం కావచ్చు...!పురుషుల్లో వీర్యకణాల సంఖ్య తగ్గడానికి వీటిలో ఏదైనా ఒక కారణం కావచ్చు...! ఇంటి నివారణలు ఒత్తిడి-ప్రేరిత జుట్టు నష్టం కోసం ఖచ్చితమైన చికిత్స లేదు. కానీ జుట్టు రాలడానికి చికిత్సలు మరియు ఇంటి నివారణలు ఉన్నాయి. అవి మీ జుట్టు యొక్క స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. కొబ్బరి నూనె ఉపయోగించండి కొబ్బరి నూనెలో కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టుకు పోషణ మరియు తేమను అందిస్తాయి. మరియు ఇందులోని యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు మీ శిరోజాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పొడి లేదా దెబ్బతిన్న జుట్టు ఉన్న మహిళలు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. నూనెను జుట్టు మరియు తలకు పట్టించి, కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూతో జుట్టును కడగాలి. హెయిర్ డ్యామేజ్ తీవ్రతను బట్టి వారానికి ఒకటి లేదా రెండు సార్లు ఇలా చేయవచ్చు. కలబంద కలబందలో ఎంజైమ్‌లు ఉన్నాయి, ఇవి ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో మరియు స్కాల్ప్‌కు ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. సెన్సిటివ్ లేదా డ్రై స్కాల్ప్ ఉన్న మహిళలు కలబంద జెల్‌ను సహజ కండీషనర్‌గా ఉపయోగించవచ్చు. జెల్‌ను జుట్టు మరియు తలకు అప్లై చేసి, 10 నుండి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూని ఉపయోగించి జుట్టును కడగాలి. కనీసం వారానికి ఒకసారి ఇలా చేయండి. అర్గన్ నూనె ఆర్గాన్ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. పొడి లేదా పొడి జుట్టు ఉన్న మహిళలు ఆర్గాన్ నూనెను లీవ్-ఇన్ కండీషనర్‌గా ఉపయోగించవచ్చని నిపుణులు



సిఫార్సు చేస్తున్నారు. జుట్టు చివర్లకు కొద్ది మొత్తంలో నూనె రాయండి, నెత్తిమీద చర్మాన్ని నివారించండి మరియు కావలసినప్పుడు జుట్టును విడదీయండి. ఉల్లిపాయ రసం ఉల్లిపాయ రసంలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. ఉల్లిపాయ రసాన్ని ఉపయోగించడానికి, కొన్ని ఉల్లిపాయ ముక్కలను కలపండి మరియు రసం తీయండి. దీన్ని నేరుగా మీ తలకు పట్టించి 30 నిమిషాల తర్వాత కడిగేయండి. స్కాల్ప్ మసాజ్ అనేది ఒత్తిడిని తగ్గించడానికి మరియు మీ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడే గొప్ప మార్గం. ఇది మీ జుట్టుకు పోషణను అందిస్తుంది మరియు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది.

## లాలాజలంతో ప్రెగ్నెన్సీ టెస్ట్, ఉమ్మితో అమ్మతనం తెలుసుకోవచ్చు

ఇప్పటి వరకు ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకోవాలంటే మెడికల్ షాపుల్లో అందుబాటులో ఉండే ప్రెగ్నెన్సీ కిట్లతో యూరిన్ డ్రాప్ వేసి తెలుసుకునే సౌకర్యం ఉండేది. దాంతో పాటు రక్త పరీక్ష ద్వారా కూడా ప్రెగ్నెన్సీ టెస్ట్ చేయించుకోవచ్చు. తాజాగా శాస్త్రవేత్తలు నోటి లాలాజలంతో




ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునేలా వైద్యరంగంలో విప్లవాత్మకమైన కిట్ ను ఆవిష్కరించారు. ఈ కింట్ తాజాగా యూకేలో, ఐర్లాండ్ లో అందుబాటులోకి వచ్చింది. మరింత తేలికగా పరీక్ష చేసుకునే వీలు: ఇలా లాలాజలంతో ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునే కిట్ రావడం ప్రపంచంలోనే ఇది తొలిసారి. ఇప్పటి వరకు మూత్రం లేదా రక్తంతోనే ప్రెగ్నెన్సీ వచ్చిందో లేదో నిర్ధారించేవారు. ఈ కొత్త కిట్ అందుబాటులోకి రావడంతో మరింత తేలికగా ప్రెగ్నెన్సీ టెస్ట్ చేసుకునే అవకాశం వచ్చింది. ఇది సాంప్రదాయ పరీక్షలకు ప్రత్యామ్నాయంగా మారబోతోందని సదరు సంస్థ చెబుతోంది. ఈ రాశుల వాళ్లు రొమాన్స్ లో కింగులు, క్వీనులు - అలాంటి వారిని పెళ్లి చేసుకుంటే జీవితం సూపరో సూపర్!ఈ రాశుల వాళ్లు రొమాన్స్ లో కింగులు, క్వీనులు - అలాంటి వారిని పెళ్లి చేసుకుంటే జీవితం సూపరో సూపర్! జెరూసలేంకు చెందిన స్టార్టప్ కంపెనీ తయారీ: ఈ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ ను జెరూసలేంకు చెందిన సాలిగ్నోస్టిక్స్ అనే స్టార్టప్ కంపెనీ అభివృద్ధి చేసింది. ఇది కరోనా టెస్టింగ్ కిట్ లను తయారు చేయడానికి ఉపయోగించే సాంకేతికతపై ఆధారపడి తయారు చేసినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ప్రత్యేకమైన కిట్ ను ఎప్పుడైనా, ఎక్కడైనా సులభంగా వాడే వీలు ఉంటుంది. ఈ కిట్ ను తయారు చేసిన సంస్థ దాదాపు 300 మందిపై క్లినికల్ ట్రయల్స్ చేసినట్లు వెల్లడించింది. 5 నుంచి 15 నిమిషాల్లోనే ఈ కిట్ ఫలితం చూపిస్తుందని తయారీ సంస్థ వెల్లడించింది. ఈయూలో మార్కెట్ కోసం ఇప్పటికే అనుమతి లభించగా.. ఎఫ్‌డీఏ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపింది. థర్మామీటర్‌లా నోట్లో పెట్టుకుంటే చాలు: ఈ ప్రెగ్నెన్సీ కిట్ ను థర్మామీటర్ లా నోట్లు పెట్టుకోవాలి. కింట్ లో వచ్చే స్టిక్ ను నోట్లో పెట్టుకుని కాసేపు ఉంచితే అది లాలాజలాన్ని సేకరిస్తుంది. ఆ తర్వాత దానిని ప్లాస్టిక్ ట్యూబ్ కు బదిలీ చేస్తుంది. అక్కడ బయోకెమికల్ రియాక్షన్ జరుగుతుంది. అనంతరం ఫలితాన్ని వెల్లడిస్తుంది. పిండం అభివృద్ధి చెందడానికి గర్భశయాన్ని సిద్ధం చేయడంలో సహాయపడే ప్రత్యేకమైన హార్మోన్ అయిన ష్ట్రఅఉ(హ్యూమన్ కోరియోనిక్ గోనాడోట్రోపిన్)ని గుర్తించే సాంకేతికతపై ఈ పరీక్ష ఆధారపడి ఉంటుందని సాలిగ్నోస్టిక్స్ కంపెనీ వెల్లడించింది. కచ్చితత్వం ఎంతంటే..: లాలాజలంతో ప్రెగ్నెన్సీ నిర్ధారించే ఈ కిట్ 95 - 97 శాతం కచ్చితత్వంతో ఫలితాన్ని చూపిస్తుందని తయారీ కంపెనీ పేర్కొంది. సాధారణ యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్లు 99 శాతం కచ్చితత్వంతో ఫలితాన్ని చూపిస్తుంది. అయితే ఈ యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ల కచ్చితత్వం.. ఏ సమయంలో టెస్ట్ చేసుకుంటున్నారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

## విదేశీయులకు వింతగా అనిపించే మన దేశ ఆచారాలు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు కుల, మతాలతో సంబంధం లేకుండా వారి వారి సాంప్రదాయాలను, ఆచారాలను పాటిస్తుంటారు. అందులో కొన్ని మనకు చాలా వింతగా, విచిత్రంగా అనిపిస్తుంటాయి. కొన్ని ఆచారాలు చూస్తే ఇదేంటి ఇలా చేస్తున్నారు అని మనసులో అనిపిస్తుంది. అవి పాటించే వారికి కొత్తగా అనిపించకపోయినా, కొత్తగా చూసే వారికి వింతగా అనిపించడం సహజం. అలాంటి కొన్ని భారతీయ ఆచారాలను విదేశీయులు చూస్తే వింతగా ఫీలవ్వడం పక్కా. విదేశీయులకు వింతగా అనిపించే మన దేశ ఆచారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.కాళ్లను తాగి ఆశీస్సులు తీసుకోవడం: భారత దేశ వ్యాప్తంగా పాటించే ఆచారం ఇది. పెద్దల ఆశీస్సులు తీసుకోవడానికి వంగి వారి కాళ్లకు తాకుతాం. వాళ్లు మన తలపై చేయి పెట్టి దీవిస్తుంటారు. పెద్దలకు మనం ఇచ్చే గౌరవం కూడా. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఇలా కాళ్లు తాకి ఆశీర్వాదాలు అడుగుతాం. అయితే విదేశాల్లో ఇలా పెద్దలను ప్రత్యేకంగా గౌరవించే ఆచారం ఉండదు. మరి ఇది వారికి వింతగానే అనిపిస్తుంది కదా.. పెద్దలను పిలిచేటప్పుడు బంధుత్వం కలపడం: పెద్దలను పిలిచేటప్పుడు అంకుల్, ఆంటీ, తాత అంటూ సంబోధిస్తూ పిలవడం మనకు చాలా సహజం. వారితో ఎలాంటి బంధుత్వం లేకపోయినా, వారిని చూడటం అదే తొలిసారి అయినప్పటికీ అలా అంకుల్, ఆంటీ అని పిలవడం మనకు చిన్నప్పటి నుంచి అలవాటైన పిలుపు. తల్లిదండ్రులతో కలిసి ఉండటం: చాలా దేశాల్లో తల్లిదండ్రులతో కలిసి ఒకే ఇంట్లో ఉండటం అనేది ఉండదు. ఒక వయస్సు వచ్చాక పిల్లలు ఇల్లు వదిలి వెళ్లిపోతుంటారు. ప్రత్యేక సందర్భాల్లో, శుభకార్యాల వేళ మాత్రమే అందరూ కలుస్తుంటారు. భారత్ లో మాత్రం తల్లిదండ్రులతో కలిసి జీవించడం సహజం. నీటితో శుభ్రం చేసుకోవడం: చాలా దేశాల్లో టాయిలెట్‌కు వెళ్తే టాయిలెట్ పేపర్ వాడి శుభ్రం చేసుకుంటారు. భారత్ లో మాత్రం నీటిని వాడతారు. ఇక్కడ పేపర్లు వాడటం వింత, అక్కడి వారికి నీటిని వాడి శుభ్రం చేసుకోవడం వింత. కుల విధానం: భారత్ లో ఎన్నో మతాలు, ఆ మతాల్లో వివిధ కులాలు. విదేశాల్లో క్లాస్ సిస్టమ్ ఉంటుంది. కానీ క్యాస్ట్ సిస్టమ్ ఉండదు. మన దగ్గరు స్థాయి భేదం ఉండదు కానీ, కుల భేదం ఉంటుంది. పెద్దలు కుదిర్చిన పెళ్లిళ్లు: పెద్దలు పెళ్లి కుదర్చడం మన దగ్గర చాలా



సహజం. అయితే విదేశాల్లో కాదు. ఇంట్లో నుంచి బయటకు వచ్చిన పిల్లలు ఎవరికి నచ్చిన వారిని వాళ్లు చేసుకుంటారు. పెళ్లికి తల్లిదండ్రులను అతిథులుగా ఆహ్వానిస్తారు. ఈ మధ్య కాలంలో ప్రేమ పెళ్లిళ్లు పెరిగినప్పటికీ.. కుటుంబసభ్యుల అనుమతి కోసం ప్రయత్నించడం సహజం. ప్రేమ పెళ్లి కూడా పెద్దలకు నచ్చాలని భావిస్తాం. వాళ్లు ఒప్పుకుంటారా, లేదా అనేది వేరే విషయం. డ్రై డే: మన దగ్గర గాంధీ జయంతి రోజు, పెద్ద పెద్ద పండగల రోజు ప్రభుత్వ సెలవు ప్రకటిస్తుంది. కానీ ఆరోజు వైన్ షాపులకు కూడా సెలవు ఇస్తుంది. పబ్లిక్ హాలిడే రోజుల్లో మద్య నిషేధం మన దగ్గరే ఉంటుంది.

శ్రీచక్ర
శనివారం 19 ఏప్రిల్ 2025




# సినిమా



## ప్రేమలు 'నజ్లెన్' కొత్త మూవీ.. తెలుగులో ఏం చేస్తుందో..




మాలీవుడ్ మూవీ ప్రేమలు.. గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. మలయాళంలో తొలుత రిలీజ్ అయ్యి మంచి సక్సెస్ అవ్వగా.. ఆ తర్వాత తెలుగులో కూడా అలరించింది. బాక్సాఫీస్ వద్ద సాలిడ్ వసూళ్లను రాబట్టి అటు మాలీవుడ్ లో.. ఇటు టాలీవుడ్ లో సత్తా చాటింది. అయితే ఆ సినిమాతో రెండు ఇండస్ట్రీల ప్రేక్షకులను ఆకట్టుకున్న నజ్లెన్.. రీసెంట్ గా అలప్పుజ జింఖానా మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఏప్రిల్ 10వ తేదీన మలయాళంలో రిలీజ్ అయ్యి సూపర్ హిట్ గా నిలిచింది. అంతే కాదు.. 2025లో ఇప్పటి వరకు రెండో అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా ఘనత సాధించి దూసుకుపోతోంది. యూత్ ఫుల్ థీమ్, ఫ్రెండ్ షిప్, చిన్నపాటి గొడవలు వంటి పలు అంశాలతో ఖలీద్ రెహ్మాన్ దర్శకత్వం వహించిన ఆ సినిమా... జెన్ జెడ్ వాళ్లను ఓ రేంజ్ లో ఆకట్టుకుంటోంది. ఇప్పుడు ఆ యాక్షన్ ఎంటర్టైనర్.. తెలుగులో కూడా సందడి చేయనుంది. ఏప్రిల్ 25వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల కానుంది. అయితే ఇప్పటికే జింఖానా మూవీపై సోషల్ మీడియాలో చర్చలు జరుగుతుండగా.. తెలుగు వెర్షన్ కోసం ఈగర్లీ వెయిట్ చేస్తున్నామని నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. మరో మాలీవుడ్ సూపర్ హిట్ మూవీ టాలీవుడ్ వెర్షన్ లోడింగ్ అని సందడి చేస్తున్నారు. ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని అంటున్నారు. ఇక జింఖానా మూవీ విషయానికొస్తే.. లుక్మాన్ అవరన్, గణపతి, బేబీ జీన్, సందీప్ ప్రదీప్, ఫ్రాంకో ఫ్రాన్సిస్, శివ హరిహరన్ కీలక పాత్రలు పోషించారు. ప్లాన్ బి మోషన్ పిక్చర్స్ , రియలిస్టిక్ స్టూడియోస్ గ్రాండ్ గా నిర్మించగా.. విష్ణు విజయ్ మ్యూజిక్ అందించారు. జిమ్షి ఖలీద్ డీవోపీ బాధ్యతలు పర్యవేక్షించారు. నిషాద్ యూసుఫ్ ఎడిటింగ్ బాధ్యతలు చూసుకున్నారు. అయితే ఇప్పటికే ఎన్నో మాలీవుడ్ సినిమాలు.. తెలుగులో మంచి రెస్పాన్స్ సంపాదించుకున్నాయి. అందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. నెజ్లెన్ యాక్ట్ చేసిన ప్రేమలు సినిమానే బెస్ట్ ఎగ్జాంపుల్. కంటెంట్ ఉండాలే కానీ సినీ ప్రియులు బ్రహ్మరథం పడతారు. మరి జింఖానా మూవీ ఎలా ఉంటుందో.. ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.



## అర్జున్ సర్కార్ బాక్సాఫీస్ టార్గెట్ ఎంత?

నేచురల్ స్టార్ నాని నటిస్తున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'హిట్ : ది థర్డ్ కేస్'. శైలేష్ కొలను డైరెక్షన్‌లో హీరో నాని నిర్మిస్తూ నటిస్తున్న ఈ మూవీ మరో రెండు వారాల్లో అంటే మే 1న భారీ స్థాయిలో వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కేజీఎఫ్ బ్యూటీ శ్రీనిధిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. తనకు ఈ ప్రాజెక్ట్ అత్యంత కీలకం. ఇదిలా ఉంటే 'హిట్' ఫ్రాంఛైజీలో భాగంగా వస్తున్న థర్డ్ ఫిల్మ్ ఇది. తొలి రెండు భాగాల్లో విశ్వక్‌సేన్, అడివి శేష్ నటించారు. ఆ రెండూ హిట్ అనిపించుకున్నాయి. తెలుగులో ఏం చేస్తుందో.. ఇప్పుడు నాని హీరో వస్తున్న థర్డ్ పార్ట్ 'హిట్ 3'. హిట్ 2లోనే పార్ట్ 3లో నాని నటిస్తున్నాడని, అర్జున్ సర్కార్‌గా రూత్‌లెస్ కాప్‌గా కనిపించనున్నాడని హింట్ ఇవ్వడంతో ఈ ప్రాజెక్ట్‌పై సర్వత్రా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవల విడుదల చేసిన ఈ మూవీ ట్రైలర్ సినిమాపై అంచనాల్ని తారా స్థాయికి చేర్చింది. రెండు పార్ట్‌లకు మించి 'హిట్ 3' ఉంటుందని, ఆ రెండు సినిమాలకిది నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుందని తేలిపోయింది. దీంతో అంచనాలు స్కై హైకి చేరుకున్నాయి. సినిమా ట్రైలర్ రిలీజ్ సందర్భంగా మాట్లాడిన నాని ఆ అంచనాల్ని మరింతగా పెంచేశారు. ఇదిలా ఉంటే 'హిట్ 3' ప్రీ రిలీజ్ బిజినెస్ రికార్డు స్థాయిలో జరిగినట్టుగా తెలుస్తోంది. ఆంధ్రా 6 రీజియన్‌లలో రూ.15 కోట్ల వరకు బిజినెస్ చేసిందట. సీడెడ్ రూ.5 కోట్లు, నైజాం రూ.11 టు 12 కోట్లు చేయగా వరల్డ్ వైడ్‌గా థియేట్రికల్ బిజినెస్ దాదాపు రూ.40 కోట్ల వరకు జరిగినట్టుగా ఇన్ సైడ్ టాక్. ఈ నేపథ్యంలో హిట్ 3 థియేట్రికల్ షేర్ రూ.40 కోట్లకు పైనే రాబట్టాల్సి వుంటుందని అంటే రూ.75 కోట్ల మేర గ్రాస్‌ని వరల్డ్ వైడ్‌గా సాధిస్తేనే ఈ సినిమా బ్లాక్ బస్టర్‌గా నిలుస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఓటీటీ హక్కుల రూపంలోనూ నెట్ ఫ్లిక్స్ నుంచి కూడా భారీ మొత్తం డీల్ కుదిరిందని, నాని 'హిట్ 3'కిది బిగ్ బూస్ట్‌గా మారే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.

## జాట్ 2 అనౌన్స్‌మెంట్ వెనుక మైత్రీ ప్లాన్ ఇదేనా..?

సన్నీ డియోల్ గోపిచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జాట్ గురించి మొదట్లో బాగా చర్చ జరిగింది. బాలీవుడ్‌లో మాస్ హంగామాకు ఇది న్యూ ఏజ్ రీఎంట్రీ అంటూ ప్రచారం జరిగింది. అయితే సినిమా విడుదలైన తర్వాత మిక్స్‌డ్ టాక్ రావడంతో రెండో వారానికి వెళ్లే సరికి థియేటర్లలో కలెక్షన్లు గణనీయంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో మైత్రీ మూవీ మేకర్స్ జాట్ 2ని అధికారికంగా ప్రకటించడం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సాధారణంగా ఒక సినిమా సూపర్ హిట్ అయితేనే దానికి సీక్వెల్ పిలుపు వస్తుంది. కానీ జాట్ ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా కేవలం రూ.70 కోట్ల గ్రాస్ మాత్రమే సాధించింది. ఇది సినిమా బడ్జెట్ అయిన రూ.150 కోట్లలో సగం కూడా కాదు. ఈ లెక్కల ప్రకారం సినిమా బ్రేక్ ఈవెన్ దశను దాటలేదు. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో అయితే సినిమా డిజాస్టర్ రేంజ్‌కి వెళ్లిందన్న ట్రేడ్ రిపోర్ట్‌లు వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో "జాట్ 2"ని అనౌన్స్ చేయడం వెనుక అసలైన ఉద్దేశ్యం ఏమిటంటే, ఇప్పటికే డీలా పడిన కలెక్షన్లకు మరికొంత బూస్ట్ ఇవ్వాలని ఉండవచ్చు అనే టాక్ వస్తోంది. సినిమాలో ఇంకా ఆసక్తి ఉందనే భావనను పబ్లిక్‌లో నాటేందుకు మైత్రీ ఈ ప్రయత్నం చేసి ఉంటుందన్నది ఇండస్ట్రీలో వినిపిస్తున్న అభిప్రాయం. ఎందుకంటే, నిజంగా ఈ స్థాయిలో నష్టాలు వచ్చిన ప్రాజెక్ట్‌కు వెంటనే సీక్వెల్ అనౌన్స్ చేసే పరిస్థితి ఉండదు. ఇంకా ముఖ్యంగా చెప్పుకోవాల్సిన విషయం.. సన్నీ డియోల్ ఈ సినిమాకు రూ.50 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకున్నట్టు ట్రేడ్ బజ్. అంటే ఈ ఒక్క విషయం చూసినా, నిర్మాతలకు థియేట్రికల్ షేర్ ద్వారా సగం కూడా తిరిగి రాకపోవచ్చు. పైగా డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్‌లు ఇంకా ఫైనల్ కాలేదన్న సమాచారంతో, రికవరీ చాలా కష్టమన్నది ట్రేడ్ వర్గాల అభిప్రాయం. అయితే పబ్లిక్‌కి మాత్రం ఈ అనౌన్స్మెంట్ సీక్వెల్ వస్తోందన్న ఉత్సాహాన్ని కలిగించవచ్చు. కానీ అంతకు మించి అసలు సినిమా స్టేటస్‌ను మార్చగలదు అనుకోవడం అంత ఈజీ కాదు. వాస్తవానికి జాట్ 2 అనే పేరు ప్రకటించడమే కానీ, ప్రీ-ప్రొడక్షన్ ప్రారంభం, కథ సిద్ధం, షూటింగ్ టైమ్‌లైన్ వంటి ఎలాంటి వివరాలూ ఇవ్వలేదు. ఇది ఈ ప్రాజెక్ట్ వాస్తవంగా ఉంటుందా అనే అనుమానాలను పెంచుతోంది. మొత్తం మీద జాట్ 2 ప్రకటన కంటే మైత్రీ మూవీ మేకర్స్ చేసిన టైమింగ్ మరింత ఆసక్తికరంగా మారింది. బిజినెస్ పరంగా లాభాలు కంటే నష్టాలు ఎదురవుతున్న ప్రాజెక్ట్‌కు రెండో వారానికి అయినా ఓ పాజిటివ్ ఇమేజ్ రావాలనే కోణంలో ఈ 'సీక్వెల్ ప్రకటన' జరిగిందని విశ్లేషకుల అభిప్రాయం. మరి ఇది ఫలితాన్ని ఇస్తుందో లేదో చూడాలి.




## కమల్ పొన్నియిన్‌కి విక్రమ్ నో ఎందుకు చెప్పాడు..?

తమిళ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన 'పొన్నియన్ సెల్వన్' సినిమా 2022లో మొదటి పార్ట్, 2023లో రెండో పార్ట్ వచ్చిన విషయం తెల్సిందే. తమిళనాట రెండు పార్ట్‌లకు మంచి స్పందన దక్కింది. తమిళనాట అత్యధిక వసూళ్లు సొంతం చేసుకున్న సినిమాల జాబితాలో పొన్నియన్ సెల్వన్ నిలిచింది. ఆ సినిమాలో విక్రమ్, ఐశ్వర్య రాయ్, జయం రవి, ఐశ్వర్య లక్ష్మీ, కార్తీ ఇంకా పలువురు ప్రముఖ నటీనటులు నటించిన విషయం తెల్సిందే. విక్రమ్ రెండు పార్ట్‌ల్లోనూ కీలక పాత్రలో కనిపించాడు. ఆదిత్య కరికాలన్ పాత్రలో విక్రమ్ నటించి మెప్పించాడు. కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్‌తో విక్రమ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచిన విషయం తెల్సిందే. మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన పొన్నియన్ సెల్వన్ సినిమాను చేయడం తన అదృష్టం అంటూ విక్రమ్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చాడు. అయితే అదే పొన్నియన్ సెల్వన్ ప్రాజెక్ట్‌లో దాదాపు మూడు దశాబ్దాల క్రితం నటించే అవకాశం దక్కింది. కానీ ఆ సమయంలో విక్రమ్ నో చెప్పాడట.



## మూవీ రివ్యూ : అర్జున్ సన్నాఫ్ వైజయంతి

నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్- విజయశాంతి- సయీ మంజ్రేకర్- సోహైల్ ఖాన్- శ్రీకాంత్- పృథ్వీ- ఆనంద్ తదితరులు సంగీతం: అజనీష్ లోక్ నాథ్ ఛాయాగ్రహణం: రామ్ ప్రసాద్ స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా-ప్రదీప్ చిలుకూరి మాటలు: శ్రీకాంత్ విస్సా నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా-సునీల్ బలుసు కథ-దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి మాస్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా తెరకెక్కిన కొత్త చిత్రం.. అర్జున్ సన్నాఫ్ వైజయంతి. లెజెండరీ నటి విజయశాంతి ఇందులో కళ్యాణ్ రామ్ తల్లిగా నటించడంతో దీనిపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి ఏర్పడింది. కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి రూపొందించిన ఈ చిత్రం.. ఈ రోజే మంచి అంచనాల మధ్య విడుదలైంది. ఆ అంచనాలను సినిమా ఏమేర అందుకుందో చూద్దాం పదండి. కథ: ఐపీఎస్ ఆఫీసర్ అయిన వైజయంతి (విజయశాంతి) డిపార్ట్మెంట్లో మంచి పేరుంటుంది. ఆమె భర్త నేవీ అధికారి. వీళ్లిద్దరి కొడుకు అర్జున్ కూడా ఐపీఎస్ క్లియర్ చేసి ట్రైనింగ్ తీసుకోవడానికి సిద్ధమవుతాడు. అలాంటివాడు అనూహ్య పరిస్థితుల్లో క్రిమినల్ గా మారతాడు. విశాఖపట్నంలో సమాంతర ప్రభుత్వం నడిపే స్థాయికి చేరుకుంటాడు. కొడుకు చట్టానికి వ్యతిరేకంగా వెళ్లడంతో తల్లి అతణ్ని అసహ్యించుకుని దూరం పెడుతుంది. కానీ తల్లికి పెద్ద ముప్పు ఉందని తెలిసి ఆమెను కాపాడుకునే బాధ్యత తీసుకుంటాడు అర్జున్. ఇంతకీ ఐపీఎస్ ఆఫీసర్ కావాల్సిన అర్జున్.. క్రిమినల్ ఎందుకయ్యాడు? వైజయంతికి ఎవరి నుంచి ముప్పు వాటిల్లింది? ఆమెను అర్జున్ కాపాడుకోగలిగాడా? చివరికి తల్లి మనసు గెలిచి ఆమెకు దగ్గరయ్యాడా? ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి. కథనం-విశ్లేషణ: ఈ రోజుల్లో రొటీన్ మాస్ మసాలా కథలతో ప్రేక్షకులను మెప్పించడం సవాలే. కథలో ఏదో ఒక కొత్తదనం ఉండాలి. లేదా ఒక బలమైన ఎమోషన్ అయినా తోడవ్వాలి. కథను డ్రైవ్ చేసే ఏదో ఒక టిపికల్ పాయింట్ లేకుండా రెండు రెండున్నర గంటలు ఆడియన్సుని కుదురుగా కూర్చోబెట్టడం కష్టం. కొత్త దర్శకుడు ప్రదీప్ చిలుకూరి తన తొలి చిత్రానికి 'ఎమోషన్' బాటనే ఎంచుకున్నాడు. తల్లీకొడుకుల ఎమోషన్ మీద 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' నడిపించడానికి ప్రయత్నించాడు. తల్లేమో చట్టాన్ని కాపాడే పోలీసాఫీసర్.. కొడుకేమో చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న క్రిమినల్.. ఈ కాన్ఫ్లిక్టే ఈ చిత్రానికి ప్రధాన బలం. మిగతా కథంతా మామూలుగా అనిపించినా.. హీరో ఎలివేషన్లు- భారీ యాక్షన్ సీక్వెన్సులు అన్నీ రొటీన్ గా సాగిపోయినా.. తల్లీకొడుకుల ఎమోషన్ సినిమాను ముందుకు నడిపించేసింది. ముఖ్యంగా పతాక సన్నివేశాల్లోని షాక్ ఫ్యాక్టర్.. భావోద్వేగాలు అంతకుముందున్న లోపాలను భర్తీ చేయడంతో 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'కి పాస్ మార్కులు పడిపోతాయి. అర్జున్-వైజయంతి అనే రెండు పాత్రల చుట్టూనే ఈ సినిమా కథ నడుస్తుంది. ఐతే అందులో అర్జున్ పాత్రలో నిజానికి ఏ ప్రత్యేకతా కనిపించదు. ఐపీఎస్ క్లియర్ చేసిన వాడు.. క్రిమినల్ అయ్యాడంటూ తన పాత్రను పరిచయం చేస్తారు. దాని వెనుక ఒక బ్యాక్ స్టోరీ ఉంటుంది. అది కొన్ని వందల సినిమాల్లో చూసిందే. తనకు జరిగిన ఓ అన్యాయం మీద తిరగబడే క్రమంలో ఒక ప్రాంతానికి దేవుడిలా మారిపోవడం.. ప్రభుత్వానికి సమాంతరంగా ఒక వ్యవస్థను నడపడం.. విలన్లు అతడి పేరు చెబితే అదిరిపోవడం.. ఇదంతా ఒక టెంప్లేట్లో సాగిపోయే వ్యవహారం. యాక్షన్ సీక్వెన్సులు మాస్ ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ.. కథ నడిచే విధానం అయితే రొటీన్ ఫీల్ కలిగిస్తుంది. ఐతే కేవలం 'అర్జున్'గా చూసినపుడు ఈ పాత్రలో ఏ ప్రత్యేకతా కనిపించదు. కానీ వైజయంతి కొడుగ్గా మాత్రం తన క్యారెక్టర్ ఆసక్తి రేకెత్తిస్తుంది. ప్రాణంగా ప్రేమించే తల్లే తనను



అసహ్యించుకుని దూరం పెడితే.. ఆమె ప్రేమను తిరిగి పొందేందుకు తపిస్తూ.. ఆమెను కాపాడుకుంటూ సాగిపోయే కొడుకు తాలూకు ఎమోషన్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తల్లి కొడుకును అపార్థం చేసుకోవడానికి.. వారి మధ్య దూరం పెరగడానికి దారి తీసే పరిస్థితులను దర్శకుడు ఎఫెక్టివ్ గా చూపించాడు. తల్లి పుట్టిన రోజును కొడుకు సెలబ్రేట్ చేయడం అనే పాయింట్ మీద కథలో కీలక సన్నివేశాలను రాసుకోవడం బాగుంది. పతాక సన్నివేశాల్లోనూ ఆ పాయింటే కీలకం. తల్లి మీద ప్రేమతో హీరో ఎంత దూరం వెళ్తాడన్నది చాలా బలంగా చూపించారు. యాక్షన్ ఘట్టాలు.. స్లో మోషన్ షాట్లతో కొంత భారంగా సాగే ద్వితీయార్ధంలో చివరి అరగంట మాత్రం మంచి ఊపుతో సాగుతుంది. కథలో.. పాత్రల్లోని మలుపులు పతాక సన్నివేశాల మీద ఆసక్తి రేకెత్తిస్తాయి. క్లైమాక్స్ గురించి చిత్ర బృందం చెప్పుకున్న దాంట్లో అతిశయోక్తి ఏమీ లేదు. అందులోని షాక్ ఫ్యాక్టర్.. ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**